ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. HVJ37

Telephones : 74212, 74343

ఆంధ్రజ్యోతి

నంపుటి 17 సంచిక 345 | విజయవాడ, జూన్ 20, 1977 సోమవారం | 6 పేజీలు 30 పైసలు

Office of the Registrar of Publications Andhra Pradesh-Hyderabad
123616

మంచి చుట్టలు
శ్రేష్ఠమైనవి
అందుకంటే అవి ఇతరచుట్టలవలె మీ అమూల్య మైన లాభాలాలం అనే ఉమ్మని విస్తారంగా ఇచ్చి ఇక పానియక మీ తృప్తికి తోడ్పడును.
నేషనల్ టుబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
ఉస్మాన్‌షాహి, హైదరాబాద్—500 012.

తమ సమాధి తామే త్రవ్వుకొన్న పిల్లలు

కృష్ణనగర్ (బెంగాల్), జూన్ 19— అమాయకులైన పిల్లలు తాము త్రవ్వుతున్న గోతిలో పడి ప్రాణాలు కోల్పోయిన దుర్ఘటన ఇక్కడికి సమీపాన మొన్న జరిగింది.

12 సంవత్సరాల లోపు వయసుకల అయిదుగురు బాలబాలికలు "బావిలాంటి" గొయ్యి త్రవ్వుతుండగా గట్టు విరిగిపడి వారంతా దుర్మరణం పాలైనారు.

లఘు, కుటీర పరిశ్రమలతో పెద్ద సంస్థల పోటీ నివారించడానికి శాసనం

కేంద్ర హోంమంత్రి శ్రీ చరణ్‌సింగ్ ప్రతిపాదన



న్యూఢిల్లీ, జూన్ 19— లఘు, కుటీర పరిశ్రమలు ఉత్పత్తి చేసి, సరఫరా చేయగల వస్తువుల విషయంలో పెద్ద పరిశ్రమలు వాటితో పోటీకి దిగడాన్ని చట్టం ద్వారా నివారించాలని కేంద్ర హోంమంత్రి శ్రీ చరణ్‌సింగ్ వేడిక్కడ ప్రకటించారు.

లఘు, కుటీర పరిశ్రమలతో పోటీకి దిగి దేశంలోనే విక్రయించడానికి మాదుగా పెద్ద పరిశ్రమలు అలువంటి వస్తువులను విక్రయించేలుగా చేసే ప్రతిపాదనపై తమ మంత్రివర్గ సహచరులతో సంప్రతింప గలవని ఆయన అన్నారు.

గాంధేయ ఆర్థిక సూత్రాలు, జాతీయ ప్లానింగు అనే విషయం పై చర్చా గోష్ఠిని ప్రారంభిస్తూ ఆయన పైవిధంగా అన్నారు. లఘు పరిశ్రమలకు ప్రాధాన్యంతో నెహ్రూ అనుసరించిన ఆర్థిక విధానం తప్పిదమని దుజువైనదని ఆయన అన్నారు.

దారిద్ర్యం, ఆర్థిక విధానం, నిరుద్యోగం సమస్యలను అయేటి కాయేసు విషమించేసిన ఈ విధానాన్ని అమూలాగ్రంగా మార్చవలసిన సమయం వచ్చిందని శ్రీ చరణ్‌సింగ్ అన్నారు.

లఘు, కుటీర పరిశ్రమలు ఉత్పత్తి చేయగల వస్తువుల విషయంలో భారీ పరిశ్రమలకు ఇన్నిటి ఉత్పాదనా పాటవాన్ని పెంచుకోవడానికి లైసెన్సులను ఇవ్వరాదనే విధానమును ప్రభుత్వం విడించాలని ఆయన అన్నారు.

అలాగే కుటీర పరిశ్రమగా గ్రామీణ వృత్తులవారు తయారు చేయగల వస్తువులను అమ్మకం చేయడం ఉత్పత్తి చేస్తున్నాయని ఆయన అన్నారు.

అపార వ్యయంతో ఎర్పడిన ఆ ఉత్పాదనా పాటవాన్ని ఇవ్వకుండా నిర్మూలించాలని కాదు అనడం లేదని. అయితే అట్టి పరిశ్రమలు దేశంలో ఉత్పత్తులు విక్రయించడానికిమాదుగా, విదేశాలకు ఎగుమతి చేయాలని ఆయన అన్నారు. అలా చేయలేకపోతే మూసివేసుకోవాలని ఆయన అన్నారు.

లఘు లఘు పరిశ్రమలు ఉత్పత్తిచేయరాదని ఆయన సూచించారు.

భారీ పరిశ్రమలు తాము మాత్రమే ఉత్పత్తి చేయగల వస్తువులనే ఉత్పత్తి చేయాలనేది తన సూచన సారాంశంగా ఆయన పేర్కొన్నారు.

భారీ పరిశ్రమలలో పెట్టుబడి ఇట్టి చూస్తే ఉత్పత్తి తక్కువ అని, ఉద్యోగావకాశాలు తక్కువేనని, ఆదాయాలలో అసమానతలు పెరగడానికి అవి దారితీస్తాయని ఆయన అన్నారు.

లఘు పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు తయారుచేయగల పెక్కు రకాల వస్తువులను నేడు భారీ పరిశ్రమలు ఉత్పత్తి చేస్తున్నాయని ఆయన అన్నారు.

'గతమార్చిలో ఎన్నికలే జరగకపోయివుంటే భయానకమైన రక్తపాతం జరిగివుండేది'

న్యూఢిల్లీ, జూన్ 19— గతమార్చిలో లోక్‌సభ ఎన్నికలకు శ్రీమతి ఇందిరా గాంధీ పిర్యాదు ఇంపివుండకపోతే దేశంలో భయానకమైన "రక్తపాతం" జరిగి వుండేది.

బొంబాయి నుంచి వెలువడే ఇండియన్ ఎక్స్‌ప్రెస్ దినపత్రిక సంపాదకుడు శ్రీ ఎస్. ఎస్. ఇండిజీ "సమాప్తమైన ఒక శకం: ఇందిరా గాంధీ ప్రారంభం. పతనం" అనే శీర్షికలో రచించిన తన గ్రంథంలో పై అభిప్రాయం తెలిపారు.

దేశవ్యాప్తంగా ఒక విధమైన వ్యతిరేకత ప్రారంభించడానికి ఆ సమయంలో యత్నాలు జరిగాయని, ఆత్మాహుతులు ఉద్యమంలో ముఖ్య కార్యక్రమం అయి వుండేదని ఆయన పేర్కొన్నారు.

అత్యయిక పరిస్థితికి, మూకఉమ్మడిగా ప్రతిపక్ష నాయకుల అరెస్టులకు, లోకవర గడువు పొడిగింపుకు బదులుగా వార్తాలో ఒక పర్యవసాన కార్యక్రమ ఆత్మాహుతి కావించడంతో శ్రీమతి ఇందిరాగాంధి భీతిల్లిపోయారు". అటువంటి భయానక సంఘటనలను నివారించాలంటే తాను ఎన్నికల పరీక్షకు నిలిచి తీరవలసిన సమయం వచ్చిందని ఆమె గ్రహించారు." అని శ్రీనందిజ్ పేర్కొన్నారు.

ధీనికితోడు ఆమెపట్ల, కాంగ్రెస్ పట్ల ప్రజాభిప్రాయం గురించి రహస్య పోలీసు శాఖ, పార్టీవర్గాల వారు తప్పుగా అంచనా వేయడం కూడా ఆమె ఎన్నికలకు నిర్ణయించడానికి ముఖ్య కారణాలు.

కైళ్ళలో నిరాహారదీక్షలు తీవ్రమైన కొంది, పోరాటం కొనసాగించాలనే ఆత్మాహుతోద్యమ సంకల్పం మరింత దృఢమైనది. శ్రీ జార్జ్ ఫెర్నాండెజ్ అరెస్టు వల్ల ఆత్మాహుతోద్యమానికి కొంత నష్టం కలిగింది. అయినా పోరాటం కొనసాగించడానికి సిద్ధంగా వున్నవారు బయట ఎందరో వున్నారు.

తొలుత గాయపడిన పులిలా పోరాడి "పిండికేడ"ను చిత్తుచేసిన శ్రీమతి గాంధి "ఎకమై తనకు ఎవరు పెడతారేమో అనే భయంతో ఎక్కువకాలం ఎవరినీ తనకు సన్నిహితులుగా కొనసాగనీయక ఉద్యానవనచెప్పే ఎత్తుగడలను అమలుపరిచే అవకాశం లేకుండా చేసారు. "అమె క్రమేణా ఏకాకి అయినారు.

ఆత్యయిక పరిస్థితిలో ఆమె చుట్టూ చేరిన "అధికార ముఠా" (కాకస్) 1971 మధ్యంతర ఎన్నికలప్పుడే ఆవిర్భవించింది. అప్పటి రైల్వేల మంత్రి స్వర్గీయ లలిత్ నారాయణ మిశ్రా, అప్పటి హర్యానా ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్. వీరు కుటుంబిడిద్వారా పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం సమకూర్చడం ద్వారా భారత దేశపు పోర్డ్ కావాలన్న సంజయ్ గాంధి ఉరాశను ప్రోత్సహించడం జరిగింది.

ఇందిరాగాంధికి సన్నిహితులై యశ్‌పాల్ కపూర్, ఆర్. కె. ధవన్ "మిత్రా, బన్సీలాల్, సంజయ్‌గాంధి ముఠాకు ప్రధాన సందాన కర్తలు"గా వ్యవహరించారు.

1976 జనవరి 3 వ తేదీన సమస్తిపూర్‌లో బాంబు ప్రేలుడులో శ్రీమిశ్రా దుర్మరణంతో శ్రీమతి ఇందిరా గాంధి, ఆమె సన్నిహితులు దిగ్భ్రాంతులై గిడగిడ లాడిపోయారు.

లాహోర్‌లో తిరిగి ముమ్మరంగా సభలు, రాజకీయ ప్రదర్శనలు

లాహోర్, జూన్ 19— రెండువేలం పైబడ్డ జనసమూహం తడువరి తొలిసారిగా నిన్న అధికార పక్షం, ప్రతిపక్షాల సమాన్యాలు పెద్ద బహిరంగ సభలను ఇక్కడ ఏర్పాటు చేశారు.

తొమ్మిది ప్రతిపక్షాల సమాన్య ఉపాధ్యక్షుడు నవాబ్ జాదా నస్రుల్లాఖాన్ రాజకీయ పక్షం, ప్రతిపక్షాల సమాన్యవాదు పెద్ద బహిరంగ సభలను ఇక్కడ ఏర్పాటు చేశారు.

తొమ్మిది ప్రతిపక్షాల సమాన్య ఉపాధ్యక్షుడు నవాబ్ జాదా నస్రుల్లాఖాన్ రాజకీయ పక్షం నుంచి ఇక్కడికి వచ్చిన వందర్భంగా అభిమానుల అఖండ స్వాగతం లభించింది.

దేశంలో తిరిగి ఎన్నికలు జరిపే విషయమై ప్రభుత్వం తర్జనభర్జన పడిన ప్రతిపక్షాల ప్రతినిధివర్గ అధ్యక్షుడైన నస్రుల్లాఖాన్ నాయకత్వాన నిన్న మిట్టమధ్యాహ్నం మండుటెండలో జరిగిన ఊరేగింపులో పది వేల మంది పాల్గొన్నారు.

సంవత్సరాంతంలోగా దేశంలో జరగనున్న ఎన్నికలలో ప్రతిపక్షాల సమన్వయక ఘనవిజయం లభించగలదని నస్రుల్లాఖాన్ అన్నారు.

తడువరి ఇక్కడి స్టేడియంలో జరిగిన అధికార పక్షం సభలో ప్రధాని భుట్టో, పలువురు కేంద్ర రాష్ట్ర మంత్రులు ప్రసంగించారు. భుట్టో నాయకత్వంపై విశ్వాసం పునరుద్ఘాటిస్తూ ఆ సభలో తీర్మానించారు.

పశ్చిమ బెంగాల్‌లో పార్టీల బలాబలాలు

కలకత్తా, జూన్ 19—పశ్చిమబెంగాల్ అసెంబ్లీలోని మొత్తం 294 స్థానాలలో ఎన్నికలు జరిగిన 293 స్థానాల ఫలితాలు ప్రకటించిన తర్వాత వివిధ పార్టీల బలాబలాలు ఈ క్రింది విధంగా వున్నాయి:

వామపక్ష ఫ్రంట్ 229: సి. పి. ఎం: 178, ఆర్, ఎస్, పి, 20. ఫార్వర్డ్‌బ్లాక్ 25, ఎస్. పి, (మార్క్సిస్టు) రెండు. విప్లవకరంగా కాంగ్రెసు: ఒకటి.

ఇతర పార్టీలు: సోషలిస్టు యూనిటీ సెంటర్ 4. జనతా 29. కాంగ్రెసు 20. సి. పి. ఐ. రెండు. ఇండిపెండెంట్లు 9.

బల్గేరియా విమానం బెల్గ్రేడ్‌కు మళ్ళింపు

బెల్గ్రేడ్, జూన్ 19— ప్రయాణికులు, సిబ్బంది మొత్తం 40 మంది నయిన త్రువ్వ విమానాన్ని ఒక వ్యక్తి స్వాధీన పరచుకుని బలవంతంగా బెల్గ్రేడ్‌లో నిన్నరాత్రి దింపివేశాడు.

ఈ విమానం దిగుతున్నప్పుడు బెల్గ్రేడ్ విమానాశ్రయంలో మామూలు రాకపోకలు నిలిపివేశారు.

విమానాన్ని మళ్ళించిన వ్యక్తి గురించి అతడు పాయుధుడా, కాదా, అతడికోర్కె లేమిటి అనే విషయాలు వెల్లడి కాలేదు. నిన్న రాత్రి తొమ్మిది గంటలకు విమానం దిగినది.

పార్టీ ఫిరాయింపుల నిరోధం బిల్లుపై ప్రతిపక్షాలతో ప్రధాని చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 19—పార్టీ ఫిరాయింపుల నిరోధానికి సమగ్రమైన బిల్లును తీసుకురావాలని తాను కోరుతున్నట్టు ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్న ప్రతిపక్ష నాయకులతో చెప్పారు.

"ఏ రకమైన పార్టీ ఫిరాయింపులు నాకు సమ్మతం కాదు" అని శ్రీ దేశాయ్ పార్లమెంటు ని ప్రతిపక్ష నాయకులతో గంటసేపు జరిపిన సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు. కాబట్టి అందుకు ప్రతిపక్షం సిద్ధంగా వున్నట్టు కన్పించలేదని ఆయన అన్నారు.

శ్రీ దేశాయ్ చర్చలలో ప్రభుత్వంలోని శ్రీయుతులు చరణ్‌సింగ్, జగజీవన్‌రామ్, కాంతిభూషణ్, రవీంద్రవర్మ, ఎల్. కె. అద్వాని తోడ్పడ్డారు.

ప్రతిపక్షం తరపున చర్చలలో శ్రీ వై. బి. చవాన్, శ్రీ కమలాపతి త్రిపాఠి, శ్రీ బిపిన్‌దాస్, శ్రీ భూపేష్‌గుప్తా, శ్రీమతి పార్వతీ కృష్ణన్, శ్రీ సమర్ముఖర్జీ, శ్రీ మలేమాన్ సంయిత్, శ్రీ త్రిదిబ్‌చౌదురి పాల్గొన్నారు.

పార్టీ ఫిరాయింపు నిరోధక బిల్లుపై సాధారణ చర్చ జరిగినట్టు శ్రీ త్రిపాఠి తరువాత విలేకరులతో చెప్పారు. ముసాయిదా బిల్లును ప్రతిపక్ష నాయకులకు అందజేయాలని అప్పుడు ఆయా పక్షాలు ఆ బిల్లుపై చర్చలు జరుపుకోగలవని ఆయన చెప్పారు.

తమకు వచ్చినప్పుడు ముసాయిదా బిల్లుపై కాంగ్రెసు చర్చ జరుపుతుందని శ్రీ త్రిపాఠి చెప్పారు.

"బడ్జెట్ ఎలా వుంది. గురూ?"

"నాకేం అర్థంకావడం లేదు. రెండు రోజులు ఆగితే ఇంట్లో అడవాళ్ళు చెబుతారు. సరుకులు కొనేది వాళ్ళేగా!"

రేపే ఒరిస్సా జనతా లెజిస్లేచర్ పార్టీ నాయకుని ఎన్నిక

—శ్రీ బిజూ పట్నాయక్ ప్రకటన

భువనేశ్వర్, జూన్ 19— ఒరిస్సాలో జనతాపార్టీ మంత్రివర్గం జూన్ 25వ తేదీ ప్రాంతంలో ప్రమాణ స్వీకారం చేయగలదని రాష్ట్ర జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ బిజూ పట్నాయక్ నేడిక్కడ చెప్పారు.

జనతా లెజిస్లేచర్ పార్టీ నాయకుని ఎన్నిక 21వ తేదీన జరుగుతుందని. నాయకుని ఎన్నిక విషయంలో పైనుంచి ఎట్టి ఆదేశాలు జారీచేయడం జరగదని ఆయన అన్నారు.

మంత్రివర్గ సభ్యులసంఖ్య మొత్తం అసెంబ్లీ సభ్యుల సంఖ్యలో ఎది శాతానికి మించదని కూడా ఆయన చెప్పారు.

ఒరిస్సా కొత్త మంత్రివర్గం సభ్యుల ఎంపిక "హాచర్యం". "ప్రతిభ" "సమర్థత"ల ప్రాతిపదికగా వుంటుందని శ్రీ పట్నాయక్ అన్నారు.

ఈ మంత్రివర్గంలో హరిజనులకు, ఆదివాసులకు, స్త్రీలకు తగు ప్రాతినిధ్యం లభించేటట్టు జనతా లెజిస్లేచర్ పార్టీ నాయకుడు జాగ్రత్తలు తీసుకోవగలరని తాను గట్టిగా విశ్వసిస్తున్నట్టు శ్రీ పట్నాయక్ తెలియజేశారు.

జనతా లెజిస్లేచర్ పార్టీ నాయకుడు మంత్రుల సంఖ్య, మంత్రుల నియామకం విషయంలో పార్టీ అధిష్ఠానవర్గం అనుమతి పొందవలసి వుంటుందని కూడా ఆయన వివరించారు.

జనతాపార్టీలోని పూర్వపు రాజకీయ పక్షాలన్నింటికీ ప్రాతినిధ్యం వుంటుందా? అని ప్రశ్నించగా, వారిలో ఒక పార్టీకి చెందినవారని, ఇప్పుడు ఎట్టి గ్రూప్‌లు లేవని శ్రీ పట్నాయక్ పేర్కొన్నారు.

జనతాపార్టీ టిక్కెట్టుపై పాలా మంది యువకులు అసెంబ్లీకి ఎన్నికైనవారు కాదా, వారికి మంత్రివర్గంలో ఎక్కువ ప్రాతినిధ్యం వుంటుందా? అని ప్రశ్నించగా "ముందువారిని వేడుకొనవివ్వండి. వారికి శిక్షణ అవసరం" అని శ్రీ పట్నాయక్ బదులు చెప్పారు.

జనతా పార్టీ నాయకుని ఎన్నిక కోసం జరిగే సమావేశానికి తాను హాజరుకాలేనని, తన తరపున సమావేశానికి అధ్యక్షత వహించవలసిందిగా జనతా పార్టీ కేంద్ర సంఘం పరిశీలకుడు శ్రీ సికందర్ భక్తను కోరగలరని శ్రీ పట్నాయక్ వివరించారు.

బాహాటంగా మొజాంబిక్‌పై రొడీషియా యుద్ధం

—ప్రెసిడెంట్ మైఖేల్ ఆరోపణ

లండన్, జూన్ 19— తమ దేశంపై రొడీషియా బాహాటంగా యుద్ధంచేస్తున్నదని మొజాంబిక్ ప్రెసిడెంట్ సమోరా మైఖేల్ నిన్న ఆరోపించారు.

గత కొద్ది రోజులుగా మొజాంబిక్‌పై రొడీషియా జరిపిన దాడులు అసాధారణ స్థాయికి చేరుకొన్నాయని. విస్తృతంగా నష్టంకలిగించాయని ఆయన రేడియోలో ప్రసంగిస్తూ చెప్పారు.

భద్రతామండలి అత్యవసర సమావేశాన్ని ఏర్పాటుచేయవలసిందని సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్టువాల్డీమను ప్రెసిడెంట్ మైఖేల్ కోరాడు. మపుటో రేడియోలో ఆయన 20 నిమిషాలసేపు ప్రసంగించారు.

ఉత్తరాదినగరమైన నాంపూలలోబాంబాయియా అధ్యక్షుడు జూలియస్ నైరేరి, బాంబాయియా దౌత్య ప్రతినిధితో చర్చలు జరిపి మపుటో తిరిగివచ్చిన తరువాత మైఖేల్ రేడియోలో ప్రసంగించారు.

రొడీషియా దళాలు సరిహద్దుపైగా ముప్పారిజె జిల్లాపై దాడిచేసినట్టు మొజాంబిక్ మొన్న ఆరోపించింది.

అయితే ఆ వార్తను రొడీషియా ఖండించగా, పోరాటం యింకా కొనసాగుతున్నదని మొజాంబిక్ నిన్న ప్రకటించింది.

బ్రిటిష్ విదేశాంగ ప్రతినిధి ప్రకటన

రొడీషియాదాడులపై భద్రతా మండలి సమావేశం జనవరిలో మొజాంబిక్ చేసిన విజ్ఞప్తి ఫలితంగా తీసుకోవలసిన చర్యలు గురించి బ్రిటన్ తొమ్మిదియారవ ఉమ్మడి మార్కెట్ దేశాలతో సంప్రతింపులు జరుపుతుందని విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకడు నిన్న ఇక్కడ చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ పట్ల తమిళనాడు వర్తక సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ సి. షణ్ముగం హర్షం వెలిబుచ్చారు.

ఆత్యయిక పరిస్థితిలో అత్యాచారాలు

సాక్ష్యాధారాలకై ప్రజలకు షా కమిషన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 19— ప్రభుత్వాధికారులు, తదితర వ్యక్తులు జరిపిన అత్యాచారాలు, అధికార దుర్వినియోగం గురించి వివరాలను, వాటికి రుజువు పరిచే సాక్ష్యాధారాలను నెలరోజులలోగా దాఖలు చేయవలసిందిగా ఆత్యయిక పరిస్థితిలో జరిగిన అత్యాచారాలపై దర్యాప్తుకు నియమితమైన షా కమిషను ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

అట్టి స్టేట్‌మెంట్లను వ్యక్తులు కాని, సంస్థలుకాని దాఖలు చేయవచ్చునని అధికార ప్రకటన పేర్కొంటున్నది. సంస్థల విషయంలో స్టేట్‌మెంట్లను కార్యదర్శిగాని, లేకపంస్థ కార్యనిర్వాహకవర్గంచే నియుక్తుడైన మరే ఇతర వ్యక్తికాని దాఖలు చేయవచ్చు.

అట్టి స్టేట్‌మెంట్లకు ఇతర వ్యక్తులనుంచి అందిన సమాచారం ప్రాతిపదిక అయినప్పుడు, ఆ వ్యక్తిపేరు, చిరునామా కూడా నివేదించ వలసివున్నది.

సమాచారం తెలిసిన వ్యక్తి ప్రభుత్వ అధికారి అయివుండి, పేరు బయటపడి నియమలుకోని పక్షంలో, ఆ సమాచారానికి సంబంధించిన ప్రభుత్వపైలు వివరాలను తెలుపవలసి వుంటుంది.

అట్టి స్టేట్‌మెంట్లు ఏవైనా ఎత్రాలపై ఆధారపడిన పక్షంలో ఆ పత్రాన్ని సమర్పించవలసి వుంటుంది. లేక, ఆ పత్రం ఎవరి నుంచి లభించగలదో ఆ వ్యక్తి పేరు చిరునామా తెలియజేయాలి.

అధికార దుర్వినియోగం అత్యాచారాలు, నియమవిరుద్ధమైన చర్యలపై ఫిర్యాదులలో అట్టి చర్యలకు గురి అయిన వ్యక్తిపేరు, చిరునామా, ఆ అక్రమ చర్య వివరాలు తెలియజేయాలి.

అరెస్టులు, డిటెన్షన్ అధికారాల దుర్వినియోగం గురించిన వివరాలను కూడా కమిషన్ కోరుతున్నది.

అరెస్టయిన, డిటెన్షన్‌లో వున్న వ్యక్తులపై చిత్రహింసలు, ఇతర విధాలుగా బాధించడానికి సంబంధించిన వివరాలను కూడా కమిషన్ కోరింది.

కుటుంబనియంత్రణ కార్యక్రమం అమలులో నిర్బంధ శస్త్ర చికిత్సలకు గురి అయిన వారు, తదుపరి పరిణామాల వైద్య సదుపాయాలు లభించక మరణించిన వారి వివరాలు, నిర్బంధ శస్త్రచికిత్సలు జరిగిన స్థలాల గురించి తెలుపవలసిందిగా కమిషన్ కోరింది.

డి.ఎం.కె. లెజిస్లేచర్ పార్టీ నాయకునిగా శ్రీ కరుణానిధి ఎన్నిక

మద్రాసు, జూన్ 19— తమిళనాడు డి.ఎం.కె. లెజిస్లేచరు పార్టీ నాయకునిగా మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

ఉప నాయకునిగా పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. అంబజగన్ ఎన్నికైనారు.

నేడు జరిగిన లెజిస్లేచర్ పార్టీ సమావేశానికి కొత్తగా ఎన్నికైన 48 మంది సభ్యులలోనూ 47 మంది హాజరైనారు. ఈ సమావేశానికి సీనియర్ సభ్యుడు శ్రీ పులవర్ కె గోవిందన్ అధ్యక్షత వహించారు.

లెజిస్లేటివ్ కౌన్సిల్‌లోని 14 మంది సభ్యులు విడిగా సమావేశమై కౌన్సిల్‌లో తమ నాయకుని ఎన్నుకుంటారని శ్రీ అంబజగన్ చెప్పారు.

తమిళనాడులో మూడు దేవాలయాల బాగుసేతకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక గ్రాంట్లు మంజూరుచేసినట్టు తిరుచిరాపల్లి వార్త.

కొండచరియలు విరిగిపడకుండా చర్యలు

న్యూఢిల్లీ, జూన్ 19— ప్రతి సంవత్సరం కనీసం 100 కోట్ల రూపాయల మేరకు ప్రభుత్వానికి నష్టం కలిగిస్తున్న కొండచరియలు విరిగిపడే ప్రమాదాన్ని చాలావరకు అరికట్టవచ్చు.

హిమాలయాల ప్రాంతంలో ప్రధానంగాను, దేశంలోని, ఇతర కొండల ప్రాంతాలలో తక్కువ మేరకు ప్రమాదం వుంది. కొండ చరియలువిరిగి పడడంవల్ల ప్రధాన రహదారులపై అడ్డంకులుగలుగుతూ, నదులు, ఆనకట్టలు పూడికపడటం, విస్తృతంగా వ్యవసాయ భూములు దెబ్బతినడం జరుగుతూ వుంటుంది.

భూసార రక్షణ శాస్త్రవేత్తల ప్రకారం, కొండచరియలు విరిగి పడడానికి ప్రధానంగా మానవుడే కారణం. అశాస్త్రీయంగా భూమిని ఉపయోగించడం. అడవుల నిర్మూలన, గనుల త్రవ్వకం విక్రమంగా లేకపోవడం, వర్షపునీరు నిల్వ అందుకు కొన్ని కారణాలు.

తీవ్రమైన కొండచరియలు విరిగినదే ప్రమాదం వున్న ప్రాంతాలలో కూడా, హాని లేకుండాచేసే పద్ధతిని డెహ్రాడూన్‌లోని కేంద్ర భూసార రక్షణ పరిశోధన, శిక్షణ సంస్థ అభివృద్ధి చేసింది.

ఈ కొత్త పద్ధతిని డెహ్రాడూన్—ముస్సూరీరోడ్డుపై నలోటానలవద్ద ప్రదర్శించారు.

ఆ సంస్థ డైరెక్టర్ డాక్టర్ కె. జి. తెల్వాని 30.59 కోట్ల హెక్టార్ల భూమిలో 14.5 కోట్ల హెక్టార్ల భూమికి రక్షణ చర్యలు తీసుకోవలసిన అవసరం వుందని తెలియజేశారు.

నక్సలైట్లపై అత్యాచారాలు

కేంద్ర కమిషన్ నియామకంతో రాష్ట్రప్రభుత్వపు సందిగ్ధావస్థ

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 19— రాష్ట్రంలో నక్సలైట్లపై అత్యాచారాలు జరిపారన్న ఆరోపణలపై విచారణకు జ్యూడీషియల్ కమిషన్ నియామకంతో రాష్ట్రప్రభుత్వం సమస్యాత్మకమైన, క్లిష్టమైన సమస్యలను ఎదుర్కొంటున్నట్టు తెలుస్తున్నది.

నిన్న ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్, ఆంధ్రప్రదేశ్‌లో నక్సలైట్లపై జరిగిన అత్యాచారాల గురించి వచ్చిన ఆరోపణల విచారణకు ముఖ్యమంత్రి, మరి ఇద్దరు మంత్రులపై అనిపిత. అధికార దుర్వినియోగం ఆరోపణలపై విచారణకు కేంద్రం నియమించిన విచారణ కమిషన్‌కు నివేదిస్తున్నట్టు ప్రకటించడంలో ఈ పరిస్థితి ఏర్పడింది.

కేంద్రం మార్గదర్శక సూత్రాల ప్రకారం, నక్సలైట్లపై అత్యాచారాలు జరిగాయన్న ఆరోపణలపై విచారణకు జ్యూడీషియల్ కమిషన్‌ను నియమించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి శ్రీ కె. వెంగళరావు గతవారంలో ప్రకటించాడు.

ఇది విచిత్రమైన పరిస్థితి. జ్యూడీషియల్ కమిషన్‌ను నియమించి, విచారణ జరిపించడమా? లేక ఆ సమస్యపై విచారణను సుప్రీం కమిషన్‌కు అప్పగించి నందున మెదలకుండా ఊరుకోవడమా? అనే విషయంపై నిన్న సాయంత్రం నుంచి ఉన్నత స్థాయిలో సంప్రతింపులు జరుగుతున్నట్టు తెలుస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వం ఏమి నిర్ణయించినప్పటికీ, ఒకటిమాత్రం కాయం. కేంద్రానికి వ్యతిరేకంగా పోవాలని మాత్రం రాష్ట్రప్రభుత్వం భావించడంలేదు. ఆ విధంగా చేస్తే రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు దెబ్బతింటాయని రాష్ట్రప్రభుత్వం భావిస్తున్నది.

అనిపిత. అధికార దుర్వినియోగం ఆరోపణలకు సంబంధించిన విచారణ కమిషన్‌ను నియమించడానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తనుపరించిన విధానం ఇదే. కర్నాటక మాదిరికాకుండా విచారణ కమిషన్ నియామకంపట్ల రాష్ట్ర ప్రభుత్వం హర్షం వెలిబుచ్చింది.

భగవాన్ శ్రీ సత్య సాయిబాబా కళాశాల
తాడికొండ, గుంటూరు జిల్లా.
పునః ప్రారంభం 21-6-77

ఈ కళాశాల 1977 మార్చి ఇంటర్ మీడియెట్ పరీక్షలలో 94.6 శాతం పరీక్షలు పాసాయి ఆంధ్ర రాష్ట్రమునందు ద్వితీయ స్థానము పొందినది. 60 శాతం బాలబాలికలు ప్రథమ, ద్వితీయ శ్రేణులు సంపాదించిరి.

ఇంటర్‌మీడియెట్ తరగతికి, డిగ్రీ తరగతులకు అడ్మిషన్స్ ప్రారంభమైనవి.

బి. కామ్. లెక్కలతోకూడా అన్ని మెయిన్ సబ్జెక్టులకల బి.ఎ. అన్ని ఆర్ట్స్ గ్రూపులకల ఇంటర్ మీడియెట్ కోర్సులు కలవు. సైన్స్ సబ్జెక్టులు ప్రారంభించుటకు ప్రయత్నములు జరుగుచున్నవి.

బాలబాలికలకు ప్రత్యేకముగా వసతి గృహములు కలవు. పేద్యుల్లు కులముల విద్యార్థులకు ఉచిత భోజన వసతులు కలవు.

తాడికొండ
16-6-77

V.V. శేషగిరిరావు
ప్రిన్సిపాల్



దక్షిణ ఆఫ్రికా, మారిషస్, ఇత్యాది దేశాలలో నెలరోజులపాటు పర్యటించివచ్చిన తొమ్మిదిమంది అంతర్జాతీయ సాంస్కృతిక కేంద్రం కళాకారులు

ఏడుమృదంగాలపై ఒకేవారిగానం

ఏ సన్నాక్షర మృదంగాలపై ఒకేఒక సారి లయ విన్యాసంచేసి శ్రోతలను పరవశులను చేయడం మాటలు కాదు. సంగీతంలో అంతగా ప్రవేశంలేని శ్రోతలు చెవుల కెక్కిస్తూ అలాగే మంత్రముగ్ధులను చేయడం మాట ఎంతో మెచ్చుకొదగినదే. దాదాపు 33 సంవత్సరాల ప్రాయంలోనే మనకుగల మార్దంగికులలో అత్యుత్తమ కోవకు చెందిన శ్రీ యేళ్ళ వెంకటేశ్వరరావు ఈమధ్య రవీంద్ర భారతిలో "మృదంగ తరంగిణి" కార్యక్రమం సమర్పించి తన ప్రత్యేకతను, ప్రావీణ్యతను చాటుకున్నారు. ఈ కార్యక్రమం వెనక ఆయన అమోఘ కృషి చెప్పకనే తెటతెల్లమైంది కూడా.

ఏడు సంవత్సరాల ప్రాయంలో నే మొదటిసారిగా కచేరిచేసి శ్రీ యేళ్ళ తన ప్రత్యేకతను చాటుకున్నారు. పిదప 12

కళావాణి

సంవత్సరాల వయసు-మించి శ్రీ త్యాగరాజ మంత్రపుష్పాన్నర్పించే వంటి "హేమాహేమీ"లతో కలిసి కచేరీలు చేశారు. ప్రావీణ్యాన్ని పుటికిపుచ్చుకొన్నారు.

తర్వాత పిదప శ్రీ యేళ్ళ సోమప్పవద్ద ఫ్లూట్ టి. ఎన్. మణిఅయ్యర్ వద్ద మృదంగం నేర్చుకొన్నారు. శ్రీ అన్నవరపు రాఘవస్వామి వెంట గాత్రం పైతం నేర్చుకొన్నారు.

తొలగడ 1974 "సప్తస్వర" కార్యక్రమం సమర్పించి ఒక కొత్త బాణీచే సంగీత లోకంలో ప్రవేశ పెట్టారు ఈమధ్య ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి తన ప్రతిభను గీటు పెట్టారు

కర్ణాటక సంగీత లోకంలోగల దాదాపు ప్రసిద్ధ కళాకారులందరితోపాటు కలిసి పిడు లెక్కకు మించిన కచేరీలు చేశారు. ప్రస్తుతం వీరివద్ద దాదాపు 40 మంది విద్యార్థులు మృదంగం నేర్చుకొంటున్నారు.

1975 లో శ్రీ వెంకటేశ్వరరావు. వేణుగాన కళాకారుడు శ్రీ పి. ఎం. మధుర నాథ్‌తో కలిసి ఫ్రాన్స్, ఇటలీ, యూనెస్కో

మృదంగ కళాచిహ్నుడు సన్నాక కుమారి ఉమాభారతి

కింగడమ్. పశ్చిమ జర్మనీలలో సంగీత కచేరీలు జరిపారు.

పటరాజ సాంస్కృతిక కళా సమితి, వనకవగర్ సాంస్కృతిక సంఘంవారు సయుక్తంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

తర్వాత దాదాపు రెండు దశాబ్దాలుగా అకాశవాణిలో పనిచేస్తున్న తలంబిన శ్రీ పాలగుమ్మి విశ్వనాథం, గాయకుడు శ్రీ దిత్తరంజన్ నేతృత్వంలో లలితసంగీత కార్యక్రమం లలితమనోజ్ఞంగా కొనసాగింది. కుమారి శివకామేశ్వరి, డాక్టర్ కనకవల్లి నాగేంద్ర, శ్రీమతి శాంతాదారి, శ్రీ కె. బి. కె. మోహన్ రాజు, శ్రీ దిత్తరంజన్ ప్రభృతులు మనోహరమైన గీతాలు దాదాపు ఎన్నెండు పనిపిం దాడు.

"మీరైతే ఏం చేస్తారు"

కేవలం కేంద్ర ప్రభుత్వం కింద వివిధ శాఖలలో పనిచేసే ఉద్యోగులకై కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఈమధ్య ఇబ్రహీంపట్నంలో నాటకాల పోటీ నిర్వహించింది.

1976 జూన్ 20 సోమవారం
శ్రీ సంగళనామ సంవత్సర
అధిక ఆషాఢ శు॥ దశమి: తె॥ 3_24
పుష్యమి: మ॥ 2_03
వర్జ్యం: తె॥ 3_46 నుంచి
5_16 వరకు

1977 జూన్ 21 మంగళవారం
శ్రీ సింగళనామ సంవత్సర
అధిక ఆషాఢ శు॥ సప్తమి: తె॥ 3_24
అశ్విని: మ॥ 3_03
వర్జ్యం: తె॥ 3_24 నుంచి
5_02 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"



ఎడు మృదంగాలపై లయవిన్యాసం చేస్తున్న ప్రసిద్ధ మార్దంగికుడు శ్రీ ఎల్లా వెంకటేశ్వరరావు

రవీంద్ర భారతిలో జరిగిన ఈ నాటకాల పోటీలో కేంద్ర సాంస్కృతిక సంస్థ ప్రదర్శించిన తెలుగు నాటకం "మరి నీవే ఏం చేస్తావు" మూడు ప్రథమ బహుమతులను గెలుచుకొన్నది.

ఉత్తమ నాటకంగా వచ్చిన నందుకు సంఘం షీల్డును బహూకరించింది. ఇంకా, ఉత్తమ నటుడు, ఉత్తమ దర్శకత్వంకింద ఇచ్చేరెండు బహుమతులలో రెండింటిలో ద్వితీయ స్థానంలో నిల్చింది.

శ్రీ కె. జి. రామ్‌ప్రసాద్ ఈ నాటకాలకై ఎంతో నైపుణ్యంతో దర్శకత్వం నిర్వహించారు. శ్రీ వెం. కృష్ణకుమార్ ద్వితీయ ఉత్తమ నటుడు బహుమతి పొందారు. ప్రముఖ హాస్యనటుడు శ్రీ రాజబాబు విశేషలకు బహుమతులు అందజేశారు.

ఈ నాటకంలో శ్రీయుతులు ఎం. వి. జి. తిలక్, పి. పి. పరిధ్రాచార్యులు, షేక్ ఖాసిం, కె. తులసీదాస్, కె. కృష్ణప్రభు, వి. ఎం. పట్టాభి కూడా పాల్గొన్నారు.

నర్తక ఉమాభారతి, శ్రీ వేణుమాధవ్

తొమ్మండుగురు కళాకారుల బృందం మే ఒకటవ తేదీన ఇక్కడినుంచి బయలుదేరి దక్షిణాఫ్రికాలోని డర్బన్, పోర్టపాలోవ్, వెడలం, పీటరి మర్జ్‌బర్గ్ ఇత్యాది అనేక మహానగరాలతోపాటు మారిషస్, సెషెల్స్ ఐలండ్ పర్యటించి అక్కడ తెలుగువారి సాంస్కృతిక ప్రదర్శనలను రుచిచూపించి వచ్చారు.

ఈ బృందానికి మేజరి సత్యనారాయణ నాయకత్వం వహించినప్పటికి ఇందులో ప్రధాన కళాకారులు కూచిపూడి నర్తకి కుమారి ఉమాభారతి, ప్రసిద్ధ ధ్వన్యనుకరణ కళాకారుడు, శాసనమండలి సభ్యుడు శ్రీ వేగెళ్ళ వేణుమాధవ్—వీరి ప్రదర్శనలలో ఎడిసెళ్ల పహాకరించినవారు. గాయకులు శ్రీమతి కనకదుర్గ, కుమారి చంద్రకాంత, మార్దంగికుడు శ్రీ అమరేశ్వరశర్మ, వేణుగాన కళాకారుడు శ్రీ దేవరదాట్యాచార్యుడు శ్రీ వేదాంతం జగన్నాథశర్మ వున్నారు. అంతేకాకుండా నర్తకి తల్లిదండ్రులు, మేజర్ సత్యనారాయణ, శ్రీమతి శారదా సత్యనారాయణ కూడా వున్నారు.

విజయవంతంగా నెల రోజులపాటు

ఎడు మృదంగాలపై ఒకేవారిగానం

పొందారు. ప్రముఖ హాస్యనటుడు శ్రీ రాజబాబు విశేషలకు బహుమతులు అందజేశారు.

ఈ నాటకంలో శ్రీయుతులు ఎం. వి. జి. తిలక్, పి. పి. పరిధ్రాచార్యులు, షేక్ ఖాసిం, కె. తులసీదాస్, కె. కృష్ణప్రభు, వి. ఎం. పట్టాభి కూడా పాల్గొన్నారు.

నర్తక ఉమాభారతి, శ్రీ వేణుమాధవ్

తొమ్మండుగురు కళాకారుల బృందం మే ఒకటవ తేదీన ఇక్కడినుంచి బయలుదేరి దక్షిణాఫ్రికాలోని డర్బన్, పోర్టపాలోవ్, వెడలం, పీటరి మర్జ్‌బర్గ్ ఇత్యాది అనేక మహానగరాలతోపాటు మారిషస్, సెషెల్స్ ఐలండ్ పర్యటించి అక్కడ తెలుగువారి సాంస్కృతిక ప్రదర్శనలను రుచిచూపించి వచ్చారు.

ఈ బృందానికి మేజరి సత్యనారాయణ నాయకత్వం వహించినప్పటికి ఇందులో ప్రధాన కళాకారులు కూచిపూడి నర్తకి కుమారి ఉమాభారతి, ప్రసిద్ధ ధ్వన్యనుకరణ కళాకారుడు, శాసనమండలి సభ్యుడు శ్రీ వేగెళ్ళ వేణుమాధవ్—వీరి ప్రదర్శనలలో ఎడిసెళ్ల పహాకరించినవారు. గాయకులు శ్రీమతి కనకదుర్గ, కుమారి చంద్రకాంత, మార్దంగికుడు శ్రీ అమరేశ్వరశర్మ, వేణుగాన కళాకారుడు శ్రీ దేవరదాట్యాచార్యుడు శ్రీ వేదాంతం జగన్నాథశర్మ వున్నారు. అంతేకాకుండా నర్తకి తల్లిదండ్రులు, మేజర్ సత్యనారాయణ, శ్రీమతి శారదా సత్యనారాయణ కూడా వున్నారు.

విజయవంతంగా నెల రోజులపాటు

పెద్దాపురం కళాశాల ప్రగతి

పెద్దాపురం తూర్పు గోదావరిలో రెవిన్యూ డివిజనల్ కేంద్రం, దీని పరిధిలో పెద్దాపురం, పిఠాపురం, ప్రత్తిపాడు, తుని అలుకాలు వున్నాయి. కొంత ఏజెన్సీ భాగం కూడా వున్నది. ఈ రెవిన్యూ డివిజన్ హెచ్చు భాగం మెట్టప్రాంతం, తరచు అనావృష్టికి గురవుతుంటుంది.

కళాశాలపాటు విద్యా నిలయంగా విలసిల్లిన పెద్దాపురంలో అంగ్ల విద్యావకాశాలు కొంత కొట్టవచ్చినట్టు కనబడడం చూసి 1967లో అప్పటి జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ ఎస్. బి. ఏ. బి. కె. సత్యనారాయణరావుగారు డిగ్రీ కాలేజిని నెలకొల్పవలెనని సంకల్పించారు. అప్పటి పెద్దాపురం మహారాణి ఎండోమెంటుకు ధర్మకర్తలుగా కూడా ఆయనే వ్యవహరిస్తూ వచ్చారు.

ఆ విద్యావల్లభుడు సంకల్పించి ధర్మపత్రం మూల నిధుల నుంచి మూడు లక్షలను కళాశాలకు రేటాయించడానికి చేసిన కృషి ఫలితంగా ఒక ఉత్తర్వు పుట్టింది. దానిని ఆధారంగా పెట్టుకొని శ్రీ సత్యనారాయణరావు అధ్యక్షతన విద్యాసంఘం రిజిస్టరయింది.

శ్రీ కృష్ణదేవరాజు బహదూర్ (బుల్లిబాబు, శ్రీ ముప్పనేని అంకయ్య అప్పటి పెద్దాపురం సమితి ప్రెసిడెంటు శ్రీ పంతం రాజారావు, శ్రీ లక్కరాజు సుబ్బారావు ప్రభృతులతో ఆ కమిటీ పనిచేసి ప్రజల మంచి కూడా కొంత విరాళాలను సేకరించి 1967 ఆగస్టులో డిగ్రీ కాలేజీలను మహారాణి బుచ్చి సీతాయమ్మ పేర నత్రపు భవనాలలో ఏర్పాటు చేశారు.

అవసరమైన భవన వసుపాయ పరికల్పనలో ముప్పన సోదరులు చూపిన శ్రద్ధ, కృషి గణనీయమైనది. కాలేజీ తొలి ప్రిన్సిపాల్‌గా శ్రీ వి. హబీబుల్లా నియమితులయ్యారు.

తరువాత శ్రీ విమిషకవి వెంకటేశ్వరరావు ప్రిన్సిపాలిగా వచ్చి సుమారు తొమ్మిదేండ్లపాటు పనిచేశారు. ఆయన చక్కని క్రమశిక్షణకు, ఉత్తమ విద్యా సంప్రదాయాలకు, మంచి పరీక్ష ఫలితాలను సాధించడానికి చక్కని బాటలు వేశారు.

శ్రీ సత్యనారాయణరావు 1976 మార్చిలో కళాశాల భవనాలకు శంకుస్థాపన చేశారు. వాటి నిర్మాణవ్యయంనాలుగున్నర లక్షలు. ఈ కళాశాలకు సుమారు 14 ఎకరాల భూమిని కొని ఇచ్చారు.

అప్పటి ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు పూనుకొని అధ్యాపక బృందం కృషితో, పుర ప్రముఖుల చేయూతతో నివేదిత కుమారి మంజుల నృత్య కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి, కళాశాల నిధికి లక్ష జమ చేశారు. ఆయన 76 ఆగస్టులో రిటైరుకాగా ఆ స్థానంలో విద్యారంగంలో పేరు గడించుకొన్న శ్రీ డి. శేషగిరిరావును పాలకవర్గం నియమించింది.

విద్యార్థుల అభిరుచులను, కష్ట సుఖాలను పూర్తిగా తెలుసుకోవాలనే ఆకాంక్షతో 'టుటోరియల్ పద్ధతి'ని ప్రవేశపెట్టారు. ఆయన పర్యవేక్షణలో కళాశాల నూతన భవన నిర్మాణం పూర్తయినది.

వచ్చే విద్యాసత్సరంలో కొన్ని తరగతులు ఇక్కడ ప్రారంభం కానున్నాయి.

ప్రస్తుతం వేయి మంది విద్యార్థులతో, ఏభై మంది అధ్యాపకులతో అనేక ప్రసిద్ధ కాంటినెంటులగల డిగ్రీ తరగతులతో ఈ కళాశాల శ్రీ శేషగిరిరావు సారథ్యంలో పురోగమిస్తున్నది.

"ఆంధ్రజ్యోతి" విలేకరి,
పెద్దాపురం



పండ్యాలలో హరిజనవాడ, తదితర మురికివాడలలో మునిసి పాలిటీవారు మురికివాడల నిర్మూలనపథకం అమలుపరుస్తున్నారు

నంద్యాలలో మురికివాడల బాగుసేత, ఇళ్ళ నిర్మాణం

సుమారు లక్షజనాభా కలిగిన నంద్యాల పట్టణంలో అనేక మురికి కాలనీలు వున్నాయి. వీటి బాగుసేత కార్యక్రమాన్ని మునిసిపాలిటీవారు చేపట్టారు.

మురికివాడల నిర్మూలన పథకం కింద కొన్ని కాలనీల విషయంలో మునిసిపాలిటీవారు ప్రత్యేక శ్రద్ధను కనబరుస్తున్నారు.

ఇక్కడ హరిజనవాడ మద్దులేరు ప్రాంతంలో వున్నందున వర్షాకాలంలో వచ్చే వరదలకు గురయి ప్రజలు నానాబాధలకు లోనవుతుంటారు. అందుకని ఎదికి అవలవైపున వున్న 16 ఎకరాల స్థలంలో హరిజనవాడను నిర్మించడానికి కర్నూలు జిల్లా కలెక్టరు అదేశానుసారం భూమిని స్వాధీనపరచుకున్నారు. ప్రస్తుతం ఆ స్థలంలో 40 గృహాల నిర్మాణానికిపూను కున్నారు.

అక్కడ స్థలం కొనగోలుకు, గృహ నిర్మాణం, రోడ్లు, కాల్వలకు మునిసిపాలిటీవారు రెండు లక్షల రూపాయలను ఖర్చు చేయనున్నారు.

అలాగే బొగ్గులైను ప్రాంతంలో మూడున్నర లక్షల రూపాయలను వ్యయపరచి రెండున్నర ఎకరాలలో 480 కుటుంబాల వారికి గృహ నిర్మాణాన్ని ప్రారంభించనున్నారు.

ఇదే పథకం క్రింద దాసిమేల్‌పురం ప్రాంతంలో కూడా 45 కుటుంబాల వసతికి గృహనిర్మాణాలకు రెండు లక్షల రూపాయలను వెచ్చిస్తున్నారు.

ఏడు లక్షల 60 వేల రూపాయలను ఖర్చుచేసి మురికివాడల నిర్మూలన క్రింద నూతనంగా 169 గృహ నిర్మాణాలను నంద్యాల మునిసిపాలిటీ చేపట్టనున్నది.

అంతేకాక, మూడులక్షల 25 వేల రూపాయలను కేటాయించి శేషారెడ్డి భవనం వెనకవైపు రోడ్డు, గాంధీనగరం హరిజనవాడ రోడ్డు, నూనెపల్లి కొలిమిపేట రోడ్డు, మునిసిపల్ కాటన్‌పేటవారి కాలనీరోడ్డు, దాసిమేల్‌పురంలోని రోడ్డు, కివమార్కెట్‌లోని మురికికాల్వల నిర్మాణం, బాగులకుంట ప్రాంతంలో మురికికాల్వల నిర్మాణం, హరిజనవాడవద్ద మద్దులేరుకు వరదనీటి నిరోధానికి అవసరమైన నిర్మాణానికి మునిసిపాలిటీ ఉత్సాహాన్ని చూపుతున్నది.

ఈ పనుల పత్యేక నిర్మాణానికి ప్రస్తుత ఇన్‌చార్జి కమిషనరు శ్రీ ఎం. రామమోహన్ రావు, ఆయన బృందం కృషి చేస్తున్నారు.

"ఆంధ్రజ్యోతి" విలేకరి,
నంద్యాల.

"చిలకమ్మ చెప్పింది"లో రజనీకాంత్, సంగీత

'చిలకమ్మ చెప్పింది'

భారతికి మగవాళ్ళంటే అవహ్యం, అయితే, మగవాళ్ళకు భారతి అంటే అవహ్యంలేదు, అందమైనది, పొగరైనది, చిన్నది. అన్ని వున్నదిగా రవి వరదపడి ప్రేమించబోతే కుర్రాడని కొట్టిపారేసింది. కొన్నాళ్ళకు తనకు తెలియకుండానే ఆ కుర్రాడి వెర్రిలోనే పడిపోయింది. ఒప్పుకుందుకు మనసొప్పుకోదు తప్పుకుందామన్నా తప్పదు ఇంత సుందరగోళం పుట్టించిన కుర్రాడు మరో పల్లెటూరి పిల్లతో సంబంధం పెట్టుకోవడం భారతి కళ్ళారా చూసింది, అందుకే భారతికి మగవాళ్ళంటే అవహ్యం!

గోపీకృష్ణా ఇంటర్నేషనల్ సంస్థల నాట్యక చిత్రం 'చిలకమ్మ చెప్పింది'లో భారతిగా సంగీత నటించింది, జూలై లక్ష్మీఫిల్మ్స్ ద్వారా విడుదల కానున్న ఈ చిత్రంలో శ్రీప్రియ, రజనీకాంత్, నారాయణరావు, లక్ష్మీకాంత్, పీతాంబర, పి. యల్. నారాయణ ఇతర ముఖ్య భూమికలు ధరించారు.

ప్రముఖ దర్శకుడు కె. బాలచందర్ పర్యవేక్షణలో, ఈరంకి శర్మ దర్శకత్వంలో పాలకొల్లు పరిసర ప్రాంతాలలో పూర్తి అవుట్‌డోర్‌లో నిర్మించబడిన ఈ చిత్రం నవ్యతకోసే తెలుగు ప్రేక్షకలోకానికి విమర్శకు కానుకగా భావించవచ్చు! ఈ చిత్రంలో సజీవమైన పాత్రలు తప్ప కారులు కనిపించరు. అదే బాలచందర్ ట్రేడ్ మెంట్‌లోని గొప్పతనం! ఆ పాత్రలు పదికాలాలపాటు ప్రేక్షకుల అంతరంతరాలలో చిరస్థాయిగా నిలచిపోతాయి. పి. గొండి హనుమాన్ సమర్పణలో చలసాని గోపి నిర్మించిన ఈ చిత్రానికి అత్రేయ, ఎం. ఎస్. విశ్వనాథ్, లోకనాథ్, గణేశ్ పాత్రో, కిట్టూ, సత్యరాజు తెరవెనుక కళాకారులు.

—మిక్కిలినేని జగదీష్‌బాబు

చిత్రసీమ

ప్రముఖ దర్శకుడు కె. బాలచందర్ పర్యవేక్షణలో, ఈరంకి శర్మ దర్శకత్వంలో పాలకొల్లు పరిసర ప్రాంతాలలో పూర్తి అవుట్‌డోర్‌లో నిర్మించబడిన ఈ చిత్రం నవ్యతకోసే తెలుగు ప్రేక్షకలోకానికి విమర్శకు కానుకగా భావించవచ్చు! ఈ చిత్రంలో సజీవమైన పాత్రలు తప్ప కారులు కనిపించరు. అదే బాలచందర్ ట్రేడ్ మెంట్‌లోని గొప్పతనం! ఆ పాత్రలు పదికాలాలపాటు ప్రేక్షకుల అంతరంతరాలలో చిరస్థాయిగా నిలచిపోతాయి. పి. గొండి హనుమాన్ సమర్పణలో చలసాని గోపి నిర్మించిన ఈ చిత్రానికి అత్రేయ, ఎం. ఎస్. విశ్వనాథ్, లోకనాథ్, గణేశ్ పాత్రో, కిట్టూ, సత్యరాజు తెరవెనుక కళాకారులు.

—మిక్కిలినేని జగదీష్‌బాబు

జనవాక్యం

చేపలు, నిమ్మకాయల ఎగుమతిలో ఇబ్బందులు

విజయవాడ ఎలూరు, ఆదేవల్లిగూడెం, రాజమండ్రి, పామర్రుకోట, పిఠాపురం, తుని, అనకాపల్లి మొదలగు తూర్పు కోస్తా పట్టణముల నుంచి చేపలు, గ్రుడ్లు, నిమ్మకాయలు, హోరాకు, అవి స్టేషనులకు రవాణా జరుగుతున్నవి, లోగడ ఈ వచ్చి పరకులన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్ళకు తగిలించిన పార్సెలు వ్యాగనులో రవాణా జరగాయి. ఆ విధంగా రవాణా కావడం వల్ల పూర్తి సరకు ఎగుమతి కాక కొంత సరకు దిగబడిపోవుచున్నదని రైల్వే అధికారులకు మేము విన్నవించుకొనగా వారు మా పౌకర్యార్థమై తూర్పు వైపు పట్టణాలనుంచి హోరాకు ఎగుమతి అయ్యే వచ్చిపరకుల రవాణా నిమిత్తం ప్రత్యేకంగా ఈస్టుకోస్టు పార్సెల్ ఎక్స్‌ప్రెస్ అనే రైలును ప్రవేశపెట్టారు. ఈ రైలువల్ల వచ్చిపరకుల రవాణాకు ఎంతో పౌకర్యము కలుగునని ఆశించాము. కాని ఈ రైలువేసిన కారణముగా లోగడ ఎక్స్‌ప్రెస్ రైళ్ళద్వారా రవాణా నిలిపివేశారు. ఈస్టుకోస్టుపార్సెల్ ఎక్స్‌ప్రెస్ డీజిలుఇంజనుతో నడుపబడినప్పటికి కేవలం రెండు లేక మూడు పార్సెలు వ్యాగనులు మాత్రమే కలిగివుండుటవలన విజయవాడలోని వచ్చిపరకుల రవాణాకు మాత్రమే పరిమితమైనప్పుడు, అందువల్ల పలూరు అప్రైస్టేషనుల వారి వచ్చిపరకులరవాణాకు అవకాశంలేదు.

ఈ ఇబ్బందులను విజయవాడ, పికిందర్ బాదులోని రైల్వే అధికారులకు తెలియపరచినప్పటికి వారు మా యిబ్బందులను తొలగించుటకు ఏవిధమైన శ్రద్ధా యింతవరకు తీసుకొనలేదు ఈ ప్రత్యేక ఈస్టుకోస్టు పార్సెలు ఎక్స్‌ప్రెస్ వల్ల మాకు ఉపకారము కలుగకపోగా రైల్వే అధికారుల నిర్లక్ష్యవైఖరి కారణంగా మాకు తీరని నష్టము కలుగుచున్నది.

అందువలన రైల్వే అధికారులు మా ఇబ్బందులను గుర్తించి వచ్చిపరకులు పూర్తిగా రవాణాకు కావలసిన్ని పార్సెల్ వ్యాగనులు ఈస్టుకోస్టు పార్సెలు ఎక్స్‌ప్రెస్‌కు తగిలించవలసినదిగా ప్రార్థిస్తున్నాము.

పైకుంటవు నరసింహారావు
ఎలూరు

ఆయకట్టు రోడ్ల మరమ్మతులు

తుంగభద్ర హైలెవల్ కాలువ క్రింద ఇప్పటికి పదేళ్ళ క్రితం ఆయకట్టు రోడ్లు నిర్మించారు.

ఈ ఆయకట్టు డెవలప్‌మెంటు రోడ్లు ప్రతి తాలూకా కేంద్రానికి లింక్ వుండునట్లు జిల్లా పరిషత్ రోడ్లకు—నేషనల్ హైవే రోడ్లకు లింకుగా వేశారు.

మారుమూల గ్రామసీమలనుంచి ఆహార ధాన్యాలు చేరవేయడానికి ఉపయుక్తంగా రోడ్లు వేయడం జరిగింపడ.

ఈ రోడ్లు నిర్మాణంకాగానే జిల్లా పరిషత్‌వారికి ఎందుకన్నగింపలేదు జిల్లా పరిషత్‌కు తగినన్ని నిధులు లేనందువు నిర్వహణకు వీలుండదని, గైకొనడంలేదని అధికారుల అభిప్రాయం.

లక్షింపల్లె—త్రిప్పేపాడు మధ్య దూరం ఎనిమిది కిలో మీటర్లు. లక్షింపల్లె మంచి పెద్దవడుగూరుకు సహా అయకట్టు రోడ్డు గలదు. దీని మధ్య దూరం మూడు కిలో మీటర్లు—మొత్తం 11. ఈ 11 కి. ఎం. రోడ్డు నిర్మాణం పది ఎళ్ళనాడు ఏర్పాటు చేసినందున రిపేరు లేనందున కంకర తేలినది—రోడ్డు ఇరుప్రక్కలకు దెబ్బ తిన్నవి. గడుపుమట్టి లేనలేదు.

ఇటీవల జిల్లా పరిషత్ సమావేశంలో ఈ రోడ్డు గురించి ప్రస్తావన రాలేదు.

నెల్లూరు—బళ్ళారి రోడ్డుకు, కర్నూలు—అనంతపురం రోడ్డును, మిడుతూరు—రాయల్ చెడ్వు మధ్య కలిపే ఈ రోడ్డువల్ల అనంతపురం 19 మైళ్ళు, జాడిపత్రి 15 మైళ్ళు సమీపం కాగలదు నోరులేని రైతులను ప్రభుత్వం దయచూచుటకు జిల్లాకలెక్టరే దిక్కు.

వి. శంకరయ్యగుప్తా,
గుత్తి

కోరుకొండ సమితిలో సంక్షేమ కృషి

తూర్పు గోదావరి జిల్లా కోరుకొండ పంచాయతి సమితిలో వ్యవసాయ రంగంలో, విద్యారంగంలో, మహిళాసంక్షేమానికి, బలహీన వర్గాల సంక్షేమానికి ఎన్నో అభివృద్ధికర కార్యక్రమాలను చేసుదుతున్నారు.

వ్యవసాయ రంగంలో వచ్చే ఖరీఫ్ సీజన్‌లో 29 వేల ఎకరాలలో "సి 8002", పి "8089", "జగన్నాథ్", 'ఆర్‌పి6_17' మొదలయిన అధిక దిగుబడినిచ్చే వరివంగడాలను వేయడానికి నిర్ణయించారు. పిఠాపురం, కోరుకొండ, పిఠాపురం, గిద్దంగులలో సిద్ధంగా వుంచారు. విత్తనాలను కొనుక్కోవడానికి పదివేల రూపాయలను చిన్నతరహా రైతులకు అప్పుగా ఇవ్వడానికి నిర్ణయం చేశారు. అలాగే ఎరువుల కొనుగోలుకు మూడు లక్షల రూపాయలవరకు ఋణాలివ్వడానికి నిర్ణయించారు.

రాజమండ్రి కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకువారు కూడా గత సంవత్సరం వలెనే ఈ సంవత్సరం కూడా ఈ సమితిలో కంపోనెంట్సు ద్వారా 66 లక్షల రూపాయలను సహకార సంఘాల ద్వారా స్వల్పకాలిక ఋణాలను ఇస్తారు.

సమితిలో చెరువుల మరమ్మతులకింద ఈ సంవత్సరం 64 మైనర్ ఇరిగేషన్ చెరువులను సర్కిల్ పద్ధతిలో చేపట్టి 64 వేల రూపాయల వ్యయంతో మరమ్మతులను పూర్తిచేశారు.

పంచాయతీరాజ్ రిగ్రు డివిజన్‌ద్వారా 17 గ్రామాలలో ఒక్కొక్క చేతిబోరు ఎనిమిది వేల రూపాయల ఖర్చుతో హరిజనవాడలో త్రవ్వి మంచినీటికి ఎద్దడి లేకుండా చేశారు.

హరిజనులకు, వెనుకబడిన తరగతుల వారికి సమితి 15 శాతం జనరల్ నిధుల నుంచి, జిల్లా పరిషత్ నిధులు లక్ష 25 వేల రూపాయలతో 22 హరిజనవాడలలో మంచినీటి బావులను త్రవ్వారు.

జిల్లా పరిషత్తు విద్యాపన్ను నుంచి లభించిన పదివేల రూపాయల గ్రాంటుతో 16 గ్రామాలలో పాఠశాలభవనాలకు మరమ్మత్తులు చేశారు.

రాజమండ్రి కో—ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ద్వారా పాడిపశువుల కొనుగోలు నిమిత్తం 378 మందికి నాలుగు లక్షల 73 వేల రూపాయలను మధ్యతరగతి ఋణాలుగా ఇప్పించారు.

సమితిలోని నరసాపురం గొర్రెల పెంపకం సహకార సంఘం ద్వారా 52 మందికి 48 వేల రూపాయల విలువగల గొర్రెలను పంచారు.

జిల్లా హరిజన, వెనుకబడిన వారి సంక్షేమ సంఘం ద్వారా 12 గ్రామాలలో స్టేట్ బ్యాంకి సహాయంతో 705 మందికి 68 వేల 425 రూపాయలను విలువ చేసే సైకిళ్లు, 12 మంది మహిళలకు సెంట్రల్ బ్యాంకివారిచే ఏడు వేలు, రాజమండ్రి ఆంధ్ర బ్యాంకివారిచే సమితిలో అయిదు గ్రామాలలోని 28 మంది హరిజనులకు 42 వేల 200 రూపాయలను ఋణాలుగా ఇప్పించారు.

జిల్లా మహిళా సంక్షేమ సంఘం ద్వారా నాలుగు గ్రామాలలోని 11 మంది మహిళలకు అరువేల అరువందల రూపాయలు ఖరీదుచేసే కుట్టుమిషన్లు స్టేట్‌బ్యాంకుద్వారా సరఫరా చేశారు.

జిల్లా హరిజన సహకార సంక్షేమ సంఘం ద్వారా 17 మంది హరిజనులకు 22 వేల రూపాయల విలువచేసే పాడిపశువులను సంపత్తి చేయడం జరిగింది

—"ఆంధ్రజ్యోతి విలేకరి",
రాజమండ్రి

బాల బాలికల ఆంధ్రప్రదేశ్ యాత్ర

54 మంది బాలబాలికలు రెండు సూపర్ డీలక్స్ బస్సులలో రేడియోఅన్నయ్య సంచాలకత్వంలో గుంటూరు జిల్లాకు ఇటీవల రావడంతో జిల్లా బాలబాలికలతోపాటు శ్రీలు, వృద్ధులు హర్షామోదాలతో స్వాగతమిచ్చారు. ఈ వైజ్ఞానిక యాత్రను ఆంధ్రప్రదేశ్ బాలల అకాడమి ఏర్పాటుచేసింది.

రాష్ట్రంలోని ఆర్థిక, వాణిజ్యమిక, సాంస్కృతిక ప్రాధాన్యంగల ప్రదేశాలను బాలబాలికలకు చూపించి, సమగ్ర ఆంధ్రప్రదేశ్ సందర్శనం ద్వారా బాలబాలికలం

ఆంధ్రప్రదేశ్ బాలల అకాడమీ వారు నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ దర్శన్ బృందం గుంటూరు వచ్చినప్పుడు ఏర్పాటుచేయబడిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యా మంత్రి కలెక్టరు సమక్షంలో బాలగోపాల తరంగం నృత్యం చేస్తున్న బృందపు బాలలతో కళాకారిణి శ్రీ జె. అమరావతి

దరిలో నలుకుచిత స్వార్థప్రవృత్తిని కొలగించి కులమత వర్గ విహీన రాష్ట్రం ఏర్పడే వాతావరణానికి దోహదం చేయడమే ఈ 'ఆంధ్రప్రదేశ్ దర్శన్' ప్రణాళిక ప్రధాన లక్ష్యం.

1976 డిసెంబరులో ఈ యాత్ర జరగాలనే అభిప్రాయానికి రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు, బాలల అకాడమి అధ్యక్షులు శ్రీ మండలి వెంకటకృష్ణారావు నాంది పలికారు.

అన్ని ఫసలులుగల రెండు సూపర్ డీలక్స్ బస్సులతోపాటు ఒక ఆయా, ఒక హర్‌లాల్ భవన్‌లో పనిచేస్తున్న ఒక మహిళా అధికారిణి ఇద్దరు అకాడమీ పక్షులు రేడియోఅన్నయ్య ఈ బృందంలో వున్నారు.

మే 29వ తేదీ నాటికి ఈ బృందం సూపర్ డీలక్స్ బస్‌లలో మూడువేల కిలోమీటర్ల దూరం, 11 జిల్లాలను పర్యటించి, అక్కడి సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక కేంద్రాలను సందర్శించి గతనెల 28వ తేదీ సాయంత్రం కృష్ణాజిల్లా కొల్లేరు కనువియ ప్రకృతి దృశ్యాలను చూచి తనివితీర ఆనందించారు. అన్ని జిల్లాలలో విద్యాశాఖాధికారులు ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసి ఆయా జిల్లాల ప్రదర్శనంతో బాలబాలికలను పరిచయం చేశారు.

సాంస్కృతిక కార్యక్రమాలలో బాలబాలికలు మచిలీపట్నంలో ఆనందించారు. విజయవాడలో కృష్ణానదితీరంలో అందాలను ఆస్వాదించి ఈ నెల మొదటి తేదీన మంగళగిరి పానకాలస్వామిని దర్శించి అమరావతిలో ఆంధ్రుల ప్రాభవాన్ని, బౌద్ధ కళాఖండాల అపూర్వ సౌందర్యాలను ఎరికొని, మంత్రి వడ్యల నూతన మేరకు అకాడమీ కార్యవర్గం సమావేశమై 12 మంచి 15 సంవత్సరాల లోపు బాలబాలికలను ఎన్నిక చేసి వారితో ఆంధ్రప్రదేశ్ వైజ్ఞానిక యాత్రను ఏర్పాటుచేశారు. ఈ ఎన్నికకు ఈ సంవత్సరం జనవరి 30వ తేదీన రాష్ట్రవ్యాప

జనతాయేతర రాష్ట్ర ప్రభుత్వాల పట్ల కేంద్రం వైఖరి: శ్రీ మొరార్జీ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 18—ఇతర రాష్ట్రాలలో ప్రభుత్వాలతో వ్యవహరించేరీతిలోనే పశ్చిమబెంగాల్, తమిళనాడులోని జనతాయేతర ప్రభుత్వాలతో కేంద్రం వ్యవహరిస్తుందని ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ వెల్లడించారు.

ఆయన పత్రికా గోష్ఠిలో ప్రశ్నలకు జవాబిస్తూ "రాష్ట్రాలలో ఎవరు ప్రభుత్వాలు ఏర్పరచినా మహాద్వార సంబంధాలు ఏర్పరచుకుంటాము. ఈ విషయం ఇదివరకే స్పష్టం చేశాను" అని అన్నారు.

1959 67, 69, 76 లలో కాంగ్రెసేతర ప్రభుత్వాలను తొలగించినపుడు శ్రీమొరార్జీకి కేంద్ర ప్రభుత్వంతో సంబంధంవున్న కారణంగా ఈ ప్రశ్న వేసినట్టు పత్రికా ప్రతినిధిఒకరు చెప్పారు.

దీనికి శ్రీదేశాయి కొద్దిగా కోపంగా, దానికి తనది బాధ్యతకాదని అన్నారు. తాను అప్పుడు ప్రధానిగాని, పార్టీ అధ్యక్షుడు గాని కాదన్నారు. కాంగ్రెసేతర ప్రభుత్వాల రద్దును ఆనాడు తాను వ్యతిరేకించానని శ్రీ దేశాయి చెప్పారు.

తమిళనాడులో జనతాపార్టీ ఓటమిపై వ్యాఖ్యానిస్తూ, ఇది ఓటమే కాని భవిష్యత్‌లో జాగ్రత్త పడతామని అన్నారు.

బెంగాల్‌లో 21న ఫ్రంట్ మంత్రివర్గంచే ప్రమాణ స్వీకారం

కలకత్తా, జూన్ 18 — పశ్చిమ బెంగాల్‌లో మార్క్సిస్టుపార్టీ ఆధ్వర్యంలో వున్న వామపక్ష సంఘటన మంత్రివర్గం శ్రీ జ్యోతిబసు నాయకత్వాన ఈనెల 21న రాజ్‌భవన్‌లో ప్రమాణస్వీకారం చేస్తుంది.

అదు పార్టీల వామపక్ష సంఘటనకు నాయకునిగా తాను ఏకగ్రీవంగా ఎన్నికైన విషయాన్ని తెలియజేయడానికి శ్రీ బసు గవర్నర్ శ్రీ ఎ. ఎల్. డయాస్‌ను నేటి ఉదయం కలుసుకున్న తరువాత ఈ నిర్ణయం గైకొనడం జరిగింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పశ్చిమ బెంగాల్‌లో ఇది తొమ్మిదవ మంత్రివర్గం.

మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన వున్న వామపక్ష ఫ్రంట్ నేటి సాయంత్రం అయిదు గంటల వరకు ప్రకటించిన 289 స్థానాలలో 224 సీట్లను గెల్చుకుంది.

ఫ్రంట్‌లో నాయకత్వం వహిస్తున్న మార్క్సిస్టు పార్టీకి 175 స్థానాలు, రాష్ట్రీయ ఎజిలైన ఫార్వర్డ్ బ్లాకుకు 25, ఆర్.ఎస్.పి.కి 20, ఆర్.సి.పి.ఐ కి మూడు, సి.పి.ఐ.కి ఒకటి స్థానాలు వచ్చాయి.

జనతాకు 20 సీట్లు రాగా కాంగ్రెస్‌పార్టీ 20 స్థానాలను గెలుచుకోగలిగింది.

రాష్ట్రపతి పాలన రద్దుకు గవర్నర్ సిఫారసు

రాష్ట్రంలో రాష్ట్రపతిపాలనను రద్దు చేయవలసిందని బెంగాల్ గవర్నర్ శ్రీ ఎ. ఎల్. డయాస్ కేంద్రప్రభుత్వానికి సిఫారసు చేశారు.

బొంబాయిలో జె. పి. కి ప్రముఖుల పరామర్శ

బొంబాయి, జూన్ 18—కేంద్రవాణిజ్య మంత్రి శ్రీ మోహన్ ధారియా, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వసంతదాదా పాటిల్, ఆచార్య కృపలానీ, మాజీ కేంద్రమంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా, ఆరీ అక్బర్‌ఖాన్‌లు నేడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌ను కలుసుకుని ఆయనఆరోగ్యం గురించి పరామర్శించారు.

శ్రీ నారాయణ్ ఆరోగ్యం బాగుందని ఆయన కార్యదర్శి చెప్పారు.

కర్ణాటక లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశం జూలై 4వ తేదికి వాయిదా పడినట్టు బెంగళూరు వార్త.

ఈనెల 17న పార్లమెంటుకు 1977_78 బడ్జెట్‌ను సమర్పించడానికి ముందు ఆర్థిక మంత్రి శ్రీ హెచ్. ఎం. పటేల్ తుదిమెరుగులు దిద్దుతున్న దృశ్యం

కాంగ్రెస్ నాయకత్వం మార్పు ఆవశ్యకత

హర్యానా మాజీ ముఖ్యమంత్రి శ్రీ గుప్తా ఉద్ఘాటన

చండీగఢ్, జూన్ 18— కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా శ్రీ డి. బ్రహ్మానందరెడ్డి వున్నంతకాలం, దానిని పునరుజ్జీవింపచేసే సమస్య లేదని, పార్టీ 'కుటుంబం' ప్రధానికిలోనై వుందని హర్యానా మాజీ ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ గుప్తా నేడు ఆరోపించారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి హోంమంత్రిగా వున్నప్పుడు ఆయనను "రబ్బరుస్టాంపు"గా వినియోగించుకున్నారని, అది ప్రయోజనం కోసం ఆయనను పార్టీ అధ్యక్షునిగా ఎంపిక చేశారని శ్రీ గుప్తా విమర్శించారు.

నేడిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, పార్టీ నుంచి బహిష్కరించిన మాజీ రక్షణ మంత్రి శ్రీ బన్సీలాల్ ప్రభావం ఇంకా శ్రీమతి ఇందిరాగాంధిపై వుందని ఆయన ఆరోపించారు.

కాంగ్రెస్ నుంచి శ్రీ బన్సీలాల్‌ను బహిష్కరించడం, ఇతర కార్యక్రమాలకైలోనవడంద్వారా పార్టీ ప్రతిష్ఠను పెంపొందించే కార్యక్రమం ప్రారంభమయింది. కాగా శ్రీ బన్సీలాల్ ప్రభావం శ్రీమతి గాంధిపై వున్నంతకాలం శ్రీమతి గాంధి ప్రభావం పార్టీపై వున్నంతకాలం కాంగ్రెసు పార్టి పునరుజ్జీవం పొందలేదని శ్రీ గుప్తా పేర్కొన్నారు.

తమ వ్యక్తిగత కార్యక్రమం గురించి ప్రశ్నించగా, పార్టీ పూర్తిగా దెబ్బతినకుండా ఎదిరించడంకోసం ఏకాభిప్రాయంగల వ్యక్తుల ఒక వ్యూహాన్ని రూపొందించవలసి వుందని ఆయన చెప్పారు.

తమ స్వప్రయోజనాలకోసం పార్టీని చుట్టుకుని ప్రాకులాడుతున్న విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా ఒక ఉద్యమాన్ని ప్రారంభించవలసున్నట్టు ఆయన వెల్లడించారు.

శ్రీ సంజయ్ గాంధిని వినియోగించుకోవడంద్వారా అధికారాన్ని హస్తగతం చేసుకోవడానికి శ్రీ బన్సీలాల్ కృషిచేసినట్టు శ్రీ గుప్తా తెలిపారు.

ఎన్నికలలో తనకు ద్రోహం చేయడం కోసం, శ్రీ బన్సీలాల్ బివానీ జిల్లా కాంగ్రెస్ కమిటీకి చెందిన కొందరు, యంత్రాంగాన్ని తనకు వ్యతిరేకంగా వినియోగించుకున్నారని శ్రీ గుప్తా ఆరోపించారు.

అఖిల భారత యువజన కాంగ్రెస్ కోశాధికారి శ్రీ సురేందర్‌సింగ్, హర్యానా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ శివకుమార్ అగర్వాల్, శ్రీ బన్సీలాల్‌కు చెందిన ఇతర కార్యకర్తలు అసెంబ్లీ ఎన్నికల కాలంలో తనకు వ్యతిరేకంగా పనిచేశారని ఆయన ఆరోపించారు.

బివానీ జిల్లాలో ప్రత్యేకంగా తాను పోటీ చేసిన బివానీ నియోజక వర్గంలో కాంగ్రెస్‌ఓడిపోవడానికి బ్రహ్మానందరెడ్డి కొంత వరకు బాధ్యులన్న అభిప్రాయాన్ని శ్రీ బన్సీదాస్‌గుప్తా శ్రీ రెడ్డికి వ్రాసిన ఒక లేఖలో వివరించారు.

బివానీజిల్లాలోని తోషమ్ నియోజక వర్గంనుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన శ్రీ బన్సీలాల్ మనుమడు శ్రీ సురేందర్‌సింగ్‌కు పరోక్షంగా తోడ్పడడానికి గాను, ఆ నియోజక వర్గంలో కాంగ్రెస్ తమ అభ్యర్థిని పోటీకి పెట్టలేదని ఆయన అన్నారు. తోషమ్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ తమ అభ్యర్థిని పోటీకి పెట్టినట్టయితే, శ్రీ సురేందర్ సింగ్‌పై కాంగ్రెస్ అభ్యర్థి అచ్చితంగా విజయం పొందించేవాడన్న అభిప్రాయాన్ని ఆయన వెలిబుచ్చారు.

లెజిస్లేచర్ నాయకుల ఎన్నికకు ఎ. ఐ. సి. సి. పరిశీలకులు

పంపాలని కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 18—ఈనెలలో జరిగిన రాష్ట్రాలలో కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ నాయకుల ఎన్నికలకు ఎ. ఐ. సి. సి. పరిశీలకులను పంపాలని కేంద్ర పార్లమెంటరీ బోర్డు నిర్ణయించింది.

ఎన్నికల ఫలితాలను బోర్డు సమీక్షించి పెక్కు రాష్ట్రాలలో కాంగ్రెస్‌కు లభించిన ఓట్లసంఖ్య పెరగడాన్ని గుర్తించిందని పార్టీ ప్రధాన కార్యదర్శులు శ్రీ వి. వి. రాజు, శ్రీ కె. వి. పంత్ చెప్పారు.

ఎన్నికల ఫలితాల గురించి మరింతగా సమీక్షించే నిమిత్తం ఈ నెల 23 వ తేదీన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ విస్తృత సమావేశం జరుగుతుంది. ప్రాంతీ తిరిగి బలం చేకూర్చేందుకు తీసుకోవలసిన చర్యల గురించి ఈ సమావేశంలో చర్చిస్తారు.

దాదాపు 75 మంది నాయకులు ఈ సమావేశానికి హాజరవుతారు.

ఓటర్ల వైఖరిలో మార్పు వచ్చిందని, వారు తాము చెప్పేది వినేందుకు మనుషంగా వున్నారని శ్రీ రాజు, శ్రీ పంత్ అన్నారు.

ఎన్నికల సందర్భంగా జరిగి దౌర్జన్య ఘటనలు, అక్రమ చర్యల గురించి పి.సి.సి.లు పంపిన వివేదికలను పార్లమెంటరీ బోర్డు పరిగణనలోనికి తీసుకుంది.

బీహార్ అసెంబ్లీలో పార్టీల బలాబలాలు

పాట్నా, జూన్ 18— మొత్తం 324 మంది సభ్యులుగల బీహార్ అసెంబ్లీలో జనతా పార్టీ మూడింట రెండువంతుల మెజారిటీని సంపాదించినట్టు పార్టీ కార్యదర్శి శ్రీ జగేంద్రసింగ్ విన్నవించారు.

తమ పార్టీ 214 స్థానాలు గెలుచుకున్నదని, పార్టీ ఎన్నికల చిహ్నం పొందలేకపోవడంతో ఇండిపెండెంట్లుగా పోటీచేసి ఎన్నికైన మరి పద్నాలుగు సభ్యులను పార్టీలో చేర్చుకున్నామని ఆయన తెలిపారు.

అసెంబ్లీ ఎన్నికలలో మొత్తం పరిణామాలు వెల్లడైనాయి. పార్టీల బలాబలాలిచ్చి: జనతా 214, కాంగ్రెసు 57, సి.పి.ఐ. 21 సి.పి.ఎం 4 పోలయిన్లు యూనిటీ సెంటర్ 1, ఇండిపెండెంట్లు 22, ఇతరులు 4

ఫ్లోరోసిస్ వ్యాధి నివారణకు పథకం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 18—త్రాగే నీటి వల్ల కీళ్ళకు వచ్చే భయంకరమైన "ఫ్లోరోసిస్" వ్యాధి నివారణకు ప్రయోగాత్మక పద్ధతిలో ఒక పథకాన్ని అమలుపరచనున్నట్టు రాష్ట్ర బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు.

తొలుత ప్రయోగాత్మక పద్ధతిలో ఈపథకాన్ని ప్రకాశం, నల్లగొండ జిల్లాలలో అమలు జరపాలని ఉద్దేశించారు.

1976_77 లో "ప్రెసెంటివ్ మెడిసిన్" సంస్థలో పిచ్చికుక్కలవల్ల సంక్రమించే రేబీస్ వ్యాధి నిరోధక టీకాల మందు ఉత్పత్తిచేసే పథకం మాదిరిగానే ఆ సంస్థలో "పెటనస్ టాక్సైడ్" పథకాన్నికూడా అమలుజరపాలని సంకల్పించారు.

జనతా లెజిస్లేచర్ పార్టీల నాయకుల ఎన్నిక సమస్య

న్యూఢిల్లీ, జూన్ 18 — రాష్ట్ర జనతా లెజిస్లేచర్ పార్టీల నాయకత్వం సమస్యపై ఏకాభిప్రాయం కుదరకపోతే, రహస్య బ్యాలట్ పద్ధతి ద్వారా ఎన్నుకోవడం జరుగుతుంది.

ఈ పద్ధతి ద్వారానే బ్రిటిష్ లేబర్‌పార్టీ తమ నాయకుని ఎన్నుకుంటుంది. నేడిక్కడ లభించిన ప్రాయంగా జరిగిన సమావేశంలో జనతాపార్టీ నాయకత్వం ఈ పద్ధతిని అనుసరించింది.

ఆయా రాష్ట్రాల నుంచి ఎన్నికయిన పార్లమెంటు సభ్యులతో సహా లెజిస్లేచర్లు కాబినెట్‌పై నాయకత్వం కోసం పోటీచేయడానికి ఎటువంటి నిషేధం లేదు. కాగా తుదిపుట్టంలో ఎన్నికయిన వ్యక్తిపార్టీలో మెజారిటీ సభ్యుల విశ్వాసం పొందినవ్యక్తి అయివుండాలి.

ఈ సమావేశానికి హాజరైన వారిలో పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్, అయిదుగురు ప్రధాన కార్యదర్శులు శ్రీయుతులు మదులిమాయే, రాజ్ నారాయణ్, బీజయ్‌సింగ్ బహార్, హనాబీదేశ్‌ముఖ్, రామకృష్ణ హెగ్డే, ప్రధాని శ్రీ మొరార్జి దేశాయ్, ఆయన మంత్రివర్గ సహచరులు శ్రీ జగ్‌జీవన్‌రామ్, శ్రీ చరణ్‌సింగ్ శ్రీ ఎ.బి. వాజ్‌పాయి వున్నారు.

ఇతర నాయకులలో సంప్రదించిన తరువాత నాయకుని ఎన్నిక చేయడంకోసం అవలంబించవలసిన పద్ధతిని నిర్ణయించేందుకు జనతాపార్టీ వర్కింగ్ కమిటీ గత రాత్రి పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్‌కు అధికారం ఇచ్చింది.

తమ నాయకులను ఎన్నుకోవడానికి హిమాచల్ ప్రదేశ్, హర్యానా, రాజస్థాన్, మధ్యప్రదేశ్, బీహార్, ఒరిస్సా ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల లెజిస్లేచర్ పార్టీలు ఈ నెల 21వ తేదీన సమావేశం కానున్నాయి.

తమ నాయకుని ఎన్నుకునేందుకు ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్‌లోని జనతా పార్టీ కూడా అదేరోజున సమావేశ మవుతుంది.

పెక్కు చిక్కులు వున్న ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల నాయకత్వం విషయంపై వెగరంలో చర్చలు జరుగుతున్నాయి.

ధరలు తగ్గకపోవడానికి లోగడ ఏర్పడిన చిక్కులే కారణం

—ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 18— వస్తువులకు ప్రధాని హెచ్చరిక చేసినా ధరలు తగ్గలేదని ఒక విలేకరి నేడిక్కడ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో పేర్కొనగా, "గతంలో ఏర్పడిన ఆర్థికచిక్కులు" దానికి కారణమని, వాటిని తక్కువజరపవలసి వున్నదని దానికి కొంత కాలం పడుతుందని ప్రధాని శ్రీ మొరార్జి దేశాయ్ అన్నారు.

ధరలు తగ్గుతున్నాయని, అయినా సంతృప్తికరంగా కాదని ఆయన అన్నారు.

విదేశీ మారక ద్రవ్య నిల్వలపై రిజర్వు బ్యాంకు నుంచి 800 కోట్ల రూపాయలు అప్పుగా తీసుకోవాలన్న ఆర్థిక మంత్రి ప్రతిపాదన లోటుదారి ద్రవ్య విధానమే అన్న అభిప్రాయంతో ప్రధాని ఏకీభవించలేదు.

విరుద్యోగులకు సహాయాన్ని తేలాయించకుండానె బడ్జెటు ప్రవేశపెట్టకతప్పలేదని, ఈ విషయంలో త్వరలను వచ్చే సంవత్సరపు బడ్జెట్‌లో ప్రకటించగలమని ఆయన అన్నారు.

ప్లానింగ్ కమిషన్‌కు అధ్యక్షుడు ప్రధానికాగా, దానికింకా అధినేత అనవసరమని శ్రీ దేశాయ్ అన్నారు. పరిశ్రమకు అమలుజరపవలసిన బాధ్యత మంత్రిత్వశాఖలదని. ప్లానింగ్ కమిషన్‌ది కాదని ఆయన అన్నారు.

ప్రణాళిక సంఘాన్ని ప్రధాని కార్యాలయంలో విభాగంగా పరిగణించడంలేదని ఆయన అన్నారు.

దిగుమతులపై ఆంక్షల సడలింపువల్ల దేశీయ పరిశ్రమలకు నష్టం కలుగలేదని ఆయన అన్నారు.

ప్రపంచ బ్యాంకు ఒత్తిడివలనే చెబుతూ ఎవరి ఒత్తిడికి తాను తలఒగ్గలేనని ఆయన అన్నారు.

శ్రీమతి ఇందిరా గాంధికి కాంగ్రెసులో నాయకస్థానం?

న్యూఢిల్లీ, జూన్ 18 — మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి సమీప భవిష్యత్తులో తిరిగి కాంగ్రెసుపార్టీలో ఎడైనా నాయకస్థానాన్ని గెలుచుకుంటారా అనే సందేహాన్ని ఒక ప్రముఖ జర్నలిస్టు వ్యక్తం చేశారు.

"ఇండియన్ ఎక్స్‌ప్రెస్ మాజీ చీఫ్ ఎడిటర్ ఇచ్చిన విడుదలైన "డెమోక్రసీ రీడీమెడ్" (ప్రజాస్వామ్యపు పునర్నిర్మాణం) అనే తన గ్రంథంలో పై సందేహాన్ని వ్యక్తం చేశారు.

శ్రీ సంజయ్ గాంధి కార్యకలాపాలను గురించి ప్రచారంలోకి వస్తున్న అసంఖ్యాకమైన గాథలు కాంగ్రెస్ ప్రతిష్ఠను తగ్గించి కోలుకోలేని విధంగా దెబ్బతీస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.

కాంగ్రెస్ పార్టీ క్రమేణా క్షీణించి, కొత్త పాస్తులు, ప్రయోజనాల ప్రాతిపదికపై కొత్త కొత్త వర్గాలు ఉద్భవిస్తున్నాయని ఆయన అందులో పేర్కొన్నారు.

కావేరినదిలో పడవ ప్రమాదం: తొమ్మిదిమంది మునక

బెంగుళూరు, జూన్ 18— మైసూరు జిల్లాలోని బాల్కాన్ సమీపంలో గత గురువారంనాడు ఇరవై మంది ఒక నాటు పడవలో కావేరి నదిని దాటుతుండగా పడవ తలక్రిందులుకావడంతో అరుగురు స్త్రీలు, ముగ్గురు పిల్లలు నదిలో మునిగిపోయినట్టు ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి నేడు ఆలస్యంగా అందిన వర్తమానం వల్ల తెలుస్తున్నది.

గాలి తీవ్రంగా వీచడంతో పడవ తలక్రిందులై ఈ దుర్ఘటనకు దారితీసినట్టు తెలుస్తున్నది.

అయిదుగురు స్త్రీలు, ఒక పసిబిడ్డ తప్ప రాలు దొరికాయి. మిగతా మునిగిపోయిన వారి శరీరాలకై గాలింపు సాగిస్తున్నారు.

పడవ పరంగుమ, కంట్రాక్టరును అరెస్టు చేశారు.

కర్ణాటక అసెంబ్లీ డిప్యూటి స్పీకరి పదవికి కాంగ్రెసు కాసన సభ్యుడు శ్రీ జి. పుట్టస్వామి వామినేషన్ దాఖలు చేసినట్టు బెంగుళూరు వార్త.

పడవ బోల్తాపడి 12 మంది గల్లంతు

సూరత్ సమీపంలో దుర్ఘటన

సూరత్, జూన్ 18—ఇక్కడికి 18 కిలోమీటర్ల దూరంలోని మోరా గ్రామంవద్ద తపతి నదిలో నేటి ఉదయం ఒక పడవ బోల్తాపడగా, 10 మంచి 12 మంది వ్యక్తులు మునిగిపోయినట్టు ఇక్కడి పోలీసు కార్యాలయానికి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

ఆ పడవపై కొంతమంది గడ్డి కొనుక్కునేవారు వున్నట్టు పోలీసులు "సమాచార" ప్రతినిధికి తెలియజేశారు. గడ్డి కొనుకోవడానికి ఒక కిలోమీటరు దూరం వెడుతుండగా ఒక ప్రక్కకు ఒరిగిపోయి ఈ ప్రమాదం సంభవించినట్టు తెలుస్తున్నది. కొంతమంది ఒడ్డుకు ఈదుకుంటూ వచ్చారు.

నేడే పంజాబ్‌లో నూతన మంత్రివర్గం ప్రమాణ స్వీకారం

చండీగఢ్, జూన్ 18—పంజాబ్‌లో శ్రీ ప్రకాష్ సింగ్‌బాదల్ నాయకత్వాన వామపక్ష కాంగ్రెసేతర ప్రభుత్వం ఈ నెల 20వ తేదీన ప్రమాణ స్వీకారం చేస్తుంది.

ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసిందని గవర్నరు శ్రీ ఎమ్. ఎమ్. చౌధురి అహ్వానించగా, అకాలి లెజిస్లేచరీవారి నాయకుడు శ్రీ బాదల్ నేడు ఆయనను కలుసుకున్నారు.

తరువాత శ్రీ బాదల్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, గవర్నరు ఆహ్వానాన్ని అంగీకరించినట్టు తెలిపారు. పన్నెండుమంది మంత్రివర్గం ఈ నెల 20వ తేదీ ఉదయం 10 గంటలకు రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకారం చేస్తుందని ఆయన చెప్పారు.

తమ నాయకుని ఎన్నుకోవడానికి జరిగిన జనతా లెజిస్లేచరీ పార్టీ సమావేశం వాయిదా పడిన విషయాన్ని ఆయన వ్యక్తికి తీసుకువచ్చినపుడు, మంత్రివర్గంలో చేర్చుకునే పార్టీ ప్రతినిధుల జాబితా రేపు వారం ఉపయోగానికి అందితే, వారు కూడా అకాలిదళ్ మంత్రులతోపాటు ప్రమాణ స్వీకారం చేస్తారని, లేకపోతే వారు తరువాత ప్రమాణం చేస్తారని శ్రీ బాదల్ తెలియజేశారు.

ఎనిమిది సీట్లకు పోటీచేసి, గెల్చుకున్న మార్క్సిస్టుపార్టీ రాష్ట్రంలోని అకాలీ జనతా మిత్రపక్ష ప్రభుత్వంలో చేరకూడదని నిర్ణయించుకుంది కాగా విమర్శనాత్మకమైన మద్దతు ఇస్తుంది.

అకాలి, జనతాపార్టీలు తలకి 82 సీట్లను గెల్చుకుని, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అర్హతను సంపాదించాయి. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో కలుపుకుని ఎన్నికలలో భాగస్వామ్య పక్షమైన మార్క్సిస్టు పార్టీని జనతా-అకాలీ నాయకులు కోరుతున్నట్టు అకాలీదళ్ వర్గాలు నేడిక్కడి వెల్లడించాయి.

మంత్రి పదవుల సంఖ్యను గురించి ప్రశ్నించగా, పాలనా సంస్కరణలపై హనుమంతయ్యకమిషన్ సిఫారసు మేరకు మొత్తం అసెంబ్లీ సభ్యులు 117 మందిలో పదవశాతం మంది మంత్రులు వుంటారని శ్రీ బాదల్ చెప్పారు.

3,475 కోట్ల మేరకు విదేశీ మారక ద్రవ్యం నిల్వలు

న్యూఢిల్లీ, జూన్ 18—బంగారం, ఎస్. డి. ఆర్. ఎస్. మినహా దేశంలోని విదేశీ మారక ద్రవ్యం నిల్వలు ఈ నెల 14వ తేదీ నాటికి 3 475 కోట్ల రూపాయలు వున్నట్టు నేడిక్కడి ప్రకటించారు.

ఆ రోజున బంగారం నిల్వలు 187.8 కోట్లు. ఎస్. డి. ఆర్. ఎస్. 184 కోట్లు వున్నాయి

శ్రీ బి. పి. కొయిరాలాకు శస్త్రచికిత్స

పాట్నా, జూన్ 18— నేపాల్ మాజీ ప్రధాని శ్రీ బి. పి. కొయిరాలాకు న్యూయార్క్‌లో జూన్ 15 వ తేదీన విజయవంతంగా శస్త్ర చికిత్స జరిపారు. శ్రీమతి సుశీలా కొయిరాలా మంచి విన్నిక్కడి కొయిరాలా మిత్రుడు శ్రీ డి. పి. సింగ్‌కు అందిన టెలిగ్రామువల్ల ఈ విషయం వెల్లడైంది.

గిరాకీతగ్గిన ఫలితంగా బొగ్గు ఉత్పత్తి రేటులో తగ్గుదల

న్యూఢిల్లీ, జూన్ 18—బొగ్గు విక్రయం బాగా తగ్గడం, గిరాకీ మందికొడిగా వుండడం, 1976_77 వ సంవత్సరంలో గనులవద్ద నిల్వలు బాగా పెరిగిపోవడంతో బొగ్గు ఉత్పత్తి రేటును తగ్గించవలసి వచ్చిందని ఇంధనం మంత్రిత్వశాఖ గ్రాంట్ల కోసం నిన్న పార్లమెంటుకు సమర్పించిన పత్రంలో పేర్కొన్నారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బొగ్గు గనుల కార్యకలాపాలు బాగా క్షీణించినట్టు ఈ పత్రం వల్ల తెలుస్తుంది.

1976_77వ సంవత్సరానికి 97 కోట్ల 50 లక్షల బొగ్గు ఉత్పత్తి ప్రతిపాదించగా ప్రస్తుతం దాదాపు 89 కోట్లకు తగ్గించడం జరిగింది. 1977_78వ సంవత్సరానికి దాదాపు 91.50 కోట్ల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని భారతీయ బొగ్గు సంస్థ సంకల్పించింది.

1977_78 వార్షిక ప్రణాళికలో భారతీయ బొగ్గు సంస్థకు కేటాయించిన మొత్తం 171 78 కోట్లు. రూపాయల ప్రణాళికేతర పెట్టుబడులు ఖర్చులక్రింద కేటాయించినది 70 కోట్లు.

ఉత్పత్తి తగ్గుదల గనులలో నిల్వలు పేరుకుపోవడానికి పరిణామంగా భారతీయ బొగ్గుసంస్థ ఆర్థిక పరిస్థితి బాగా క్షీణించింది. అందువల్లను 70 కోట్ల మేరకు ప్రణాళికేతర సహాయం అందజేయాలని నిర్ణయించడం జరిగింది.

నేషనల్ ప్రొడక్టివిటి కౌన్సిల్ ఛైర్మన్‌గా బ్రిజ్‌లాల్‌వర్మ నియామకం

న్యూఢిల్లీ, జూన్ 18 — నేషనల్ ప్రొడక్టివిటి కౌన్సిల్ ఛైర్మన్‌గా కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ బ్రిజ్‌లాల్ వర్మను కేంద్రం నియమించింది. ఆయన ఈ పదవిలో రెండేళ్ళు వుంటారు.

కర్ణాటక లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశం వాయిదా

బెంగుళూరు, జూన్ 18— కర్ణాటక లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశం జూలై 4వ తేదికి వాయిదా పడినట్టు బెంగుళూరు వార్త.

మణిపూర్‌లో త్వరలో జనతాపార్టీ ప్రభుత్వం

ఇంఫాల్, జూన్ 18—మణిపూర్‌లో త్వరలో జనతాపార్టీ ప్రభుత్వం ఏర్పాటు కాగలదని పార్టీ రాష్ట్రశాఖ ప్రతినిధి ఒకరు నేడు చెప్పారు.

జనతాపార్టీ నాయకుడు శ్రీ జయ్‌చంద్ర సింగ్ సమాదార్ ప్రతినిధితో మాట్లాడుతూ, ఈ నెలాఖరులోగా రాష్ట్రంలో జనతాపార్టీ ఏర్పాటుకాగలదని ఆశిస్తున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా శ్రీ మధులిమాయే, శ్రీ రాజిరేలు ఇంఫాల్ వస్తున్నారని శ్రీ సింగ్ తెలియజేశారు.

మణిపూర్ జనతాపార్టీ రాష్ట్రకమిటి 23 మంది కాసన సభ్యులను ఇప్పటికే పార్టీలో చేర్చుకుంది. మరి ఎనిమిదిమంది ఎం. ఎల్. ఎ ల దరఖాస్తులను పరిశీలనకై పార్టీ అధిష్ఠాన వర్గానికి పంపింది.

మరో తొమ్మిదిమంది కాసన సభ్యులు కాంగ్రెసుకు రాజీనామాచేసి, జనతాపార్టీ సభ్యత్వం కోసం దరఖాస్తులు చేసినట్టు శ్రీ సింగ్ వెల్లడించారు.

దీనితో 60 మంది సభ్యులుగల సభలో కాంగ్రెస్ బలం బాగా పడిపోయింది.

పలుగురు సభ్యులుగల మణిపూర్ పీపుల్స్ పార్టీ జనతాలో జనతాలో విలీనం కావాలని నిర్ణయించుకోగా, నలుగురు సి.పి.ఐ. కాసనసభ్యులు జనతా ప్రభుత్వానికి మద్దతు ప్రకటించారు.

మణిపూర్‌లో జనతాపార్టీ ప్రభుత్వం ఏర్పాటు కోసం గత నెల మధ్య నుంచి ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. శ్రీ బీరేంద్రసింగ్ నాయకత్వాన గల కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోయిన తర్వాత ఈ ప్రయత్నాలు మొదలయ్యాయి.

రిటైర్ ఉద్యోగుల సమ్మె విరమణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 18— రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఇచ్చిన హామీపై, గత పదిరోజులుగా సాగుతున్న రిలే నిరాహార దీక్షను, గత 15 రోజులుగా శ్రీ అర్. శేషయ్య చేస్తున్న నిరవధిక నిరాహార దీక్షను విరమించడానికి ముందుగా రిటైర్ అయిన ఉద్యోగుల సంఘం నేటి సాయంత్రం నిర్ణయించింది.

ముందుగా రిటైర్ అయిన ఉద్యోగుల సమస్యలను సానుభూతితో పరిశీలించగలనని ముఖ్యమంత్రిగా వాగ్దానం చేసినట్టు ఆ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎమ్. ఎ. అక్బార్ తెలియజేశారు. ఈ సమస్య పరిష్కరించడానికి ఆయనకు అనేక ప్రత్యామ్నాయాలున్నాయని శ్రీ అక్బార్ చెప్పారు.

ముఖ్యమంత్రి తమ సమస్యలను సానుభూతితో పరిశీలించేందుకు వీలుగా నిరాహారదీక్షను విరమించ వలసిందని ఆయన సంఘానికి విజ్ఞప్తి చేశారు.

ముందుగా రిటైర్ అయిన ఉద్యోగులందరికీ పెన్షనుగా ఉద్యోగాలలో తిరిగి చేర్చుకోవాలని నేడు ముఖ్యమంత్రిని కలిసిన ప్రతినిధి వర్గం కోరింది. ఈ ప్రతినిధివర్గంలో కాసనసభ్యులు సభ్యులు శ్రీయుతులు వి.పి.రామచారి, జె. యజ్ఞనారాయణ, పి. భుజంగరావు, తదితర ప్రముఖులున్నారు.

షేక్ అబ్దుల్లాపై ఆరోపణలు

దర్యాప్తుకై విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 18— మాజీ ముఖ్యమంత్రి శ్రీ షేక్ అబ్దుల్లా అవినీతికి పాల్పడినట్టు, అధికార దుర్వినియోగం చేసినట్టు వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు జరపడానికి ఒక విచారణ సంఘాన్ని నియమించవలసిందని జమ్ము. కాశ్మీర్ మాజీ మంత్రి శ్రీ ఎ. ఎమ్ తారిక్. కేంద్ర హోం మంత్రి శ్రీ చరణ్‌సింగ్‌ను కోరారు.

కాశ్మీర్ లోయలోని గందెర్బాల్ నియోజకవర్గంనుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ తారిక్, శ్రీ చరణ్ సింగ్‌కు మాజీ ముఖ్యమంత్రిపై ఆరోపణల జాబితాను అందజేశారు.

కడదిన అనేక సంవత్సరాలుగా అదాయం పన్ను చెల్లించలేదని. తన ఆస్తిని ప్రకటించలేద

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

ఎడిషనల్ చీఫ్ ఇంజనీర్ (సివిల్)
ముషీరాబాద్, హైదరాబాద్-20
వారి కార్యాలయం

నెం. ACE/605 (1)/76-77 తే. 14-6-1977

Sub: : తే. 14-7-1977 న తెరువబడు 3-6-1977 తేదీ టెండరు నోటీసు నెం. 2 కు సవరణ.

రాజీగుంటివద్ద జిల్లా సర్వేనుంచి బస్ షెల్టర్ నిర్మాణం (సివిల్ పనులు) నకు అడిషనల్ చీఫ్ ఇంజనీర్ (సివిల్) ఎ. పి. ఎస్. ఆర్. టి. సి వారి యొక్క టెండరు నోటీసు నెం. 2 తే. 3-6-77 లోని ఐటెమ్ నెం. 16 కొరకు టెండర్లు పిలవు ఇందు మూలముగా రద్దుకావిడినది.

అడిషనల్ చీఫ్ ఇంజనీరు (సివిల్)
ఎ. పి. ఎస్. ఆర్. టి. సి.

దక్షిణమధ్య రైల్వే

టెండరు నోటీసు నెం.

LEN (D) I/KZJ/14/1977

దిగువ పేర్కొనబడిన పనికొరకు సీలు వేయబడిన టెండర్లు తే. 16-7-1977 గం 15.30ల వరకు క్రింది సంతకం దాదులిచే కోరబడుచున్నవి.

క్ర. నెం.	పని పేరు	సుమారు విలువ రు.	దరావత్తు రు.
1.	భద్రాచలం రోడ్డుమండి మునుగూరు (రెండు వైపుల కలపుకొని) వరకు కొత్త రైల్వేలైనులో మిన్న తరహా పనులు నిమిత్తం యాస్యువల్ పెక్షనల్ కంట్రాక్టు మరియు మెటీరియల్స్ సప్లయి	2,00,000/-	5,000/-

టెండరు నిర్బంధ పారములో దిగువ సంతకందారు కార్యాలయము నుండి స్వయంగా ఇయితే తే. 14-7-77 గం. 17.00 ల వరకు టెండరు పేపర్ పెట్టి ఒకటి రు. 10/- రోజువారీ అయితే తే. 11-7-77 వరకు రు. 10/- డివిజనల్ క్యాషియర్ దక్షిణమధ్య రైల్వే సికింద్రాబాదు/షోలాపూర్/హుబ్లీ/విజయవాడ లేదా దక్షిణమధ్య రైల్వేకు చెందినవేరే స్టేషన్ మాస్టరీకు చెల్లింపు అరోజు టెండరు పారములు కొరకు వ్రాయ అర్థిరుకు అందేవి పొందవచ్చును. ఈ కార్యాలయమునకు చేరుగా వెళ్లింపబడ అంగీకరింపబడవు. ఈ మొత్తం బాయను ఇవ్వబడదు. టెండర్లు తే. 16-7-77 గం॥ 16.00 లకు తెరువబడును.

డివిజనల్ ఇంజనీరు (వర్కింగ్) I భద్రపేటు.

FUB 112/77-78

గ్రామ పంచాయతీ కార్యాలయము, జాంద్రపేట.

టెండరు నోటీసు

Roc. No: 314/76 తేది. 11-6-77

ప్రకాశం జిల్లా పీరాల తాలూకా జాంద్రపేట గ్రామ పంచాయితీకి 1977-78 సంవత్సరమునకు ఈ దిగువ తెల్పిన వస్తువులు సప్లయి చేయుటకున్నూ మరియు పనుల జేయుటకున్నూ, సీలువేయబడిన టెండర్లు తే. 6-7-77 వ తేదీన బుధవారం సాయంత్రం 3-00 గంటలకు ఈ క్రింది సంతకము చేయబడిన వారిచే తీసుకొనబడి అక్కడే హాజరైన టెండరుదారుల సమక్షమున గం. 3-15 నిమిషములకు తెరువబడును. టెండర్లకు నిర్ణయించిన డిపాజిట్టు చెల్లించి రశీదు జతపరచవలయును. గడువు తీరిన తరువాత వచ్చిన టెండర్లు స్వీకరింపబడవు. మిగిలా కావలసిన వివరములు పంచాయితీ కార్యాలయము పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

వరుస నెం.	వివరములు	దరావత్తు
1.	1977-78 సంవత్సరమునకు స్టేషనరీ సామానులు సప్లయిచేయుట	రు. 50-00
2.	1977-78 సంవత్సరమునకు పబ్లిక్ హెల్తు సామానులు సప్లయి చేయుట	50-00
3.	1977-78వ సంవత్సరమునకు లైటింగు సామానులు సప్లయిచేయుట ఎస్టిమేటు	50-00
4.	జాంద్రపేట పంచాయితీ ఏరియాలోని శంకరయ్య స్కూలు వద్దనున్న బావిచుట్టు ప్లాట్ ఫారం కట్టుటకు తయారుచేయబడిన ఎస్టిమేటు రు. 670-00	35-00
5.	జాంద్రపేట శంకరయ్య స్కూలు వద్ద కళా వేదిక నిర్మించుటకు తయారు చేయబడిన ఎస్టిమేటు 3400-00	170-00
6.	జాంద్రపేట గ్రామములో వి వీరకలక్ష్మయ్య గారి యింటి దగ్గరవున్న బావి చుట్టూ ప్లాటుఫారం కట్టుటకు తయారు చేయబడిన ఎస్టిమేటు 630-00	35-00
7.	రామకృష్ణాపురంలోని శ్రీరాం రామయ్య గారి యింటి దగ్గర బావి నిర్మించుటకు తయారుచేయబడిన ఎస్టిమేటు	720-00	40-00
8.	రామకృష్ణాపురంలోని స్మశానంకు దారావులో రజకుల ఇంట్లు ప్రక్కన బావిని నిర్మించుటకు తయారు చేయబడిన ఎస్టిమేటు	720-00	40-00
9.	సాంబశివ రైస్ మిల్లుకు దక్షిణమున ఉన్న బ్యాక్ వర్డ్ క్లాస్ ప్రజలు నివసించుచున్న ప్రాంతములో బావిని నిర్మించుటకు తయారు చేయబడిన ఎస్టిమేటు	720-00	40-00
10.	జాంద్రపేట ఏరియాలోని క్రొత్తపేటలో కోటయ్య ఇంటి ప్రక్కన బావి నిర్మించుటకు తయారు చేయబడిన ఎస్టిమేటు	720-00	40-00
11.	వాత బీరాలో పుట్టా వెంకటేశ్వరరెడ్డిగారి ఇంటి దగ్గర బావి నిర్మించుటకు తయారు చేయబడిన ఎస్టిమేటు	720-00	40-00
12.	19వ బ్లాకు వెనుక ఆనగా గుండవు పద్మయ్య మరియు వంతం వీరన్నగార్ల ఇండ్ల వెనుక కుందేరుకు ముందుగానున్న స్థలములో బాయిబావా దొడ్డి నిర్మించుకొనుటకు తయారుచేయబడిన ఎస్టిమేటు	5000-00	250-00
13.	17వ బ్లాకులో రామకృష్ణాపురంలో అకురాతి మార్కండేయులు మరియు ఇనగోటి వెంకటేశ్వర్లుగారి ఇండ్లకు మధ్యలో బావి నిర్మించుటకు తయారుచేయబడిన ఎస్టిమేటు	720-00	40-00
14.	జాంద్రపేట పంచాయితీ ఏరియాలో యాదవపాలెంలో బొడ్డు వీరాస్వామిగారి ఇంటి వద్ద బావి నిర్మించుటకు తయారు చేయబడిన ఎస్టిమేటు	760-00	40-00
15.	రామకృష్ణాపురంలో 16వ బ్లాకు యందు లేళ్ళ పాంబశివరావు ఇంటి వద్ద బావి నిర్మించుటకు తయారు చేయబడిన ఎస్టిమేటు	720.00	40-00

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
గ్రామ పంచాయతీ, జాంద్రపేట.

రెండవ అధికార భాషగా ఉర్దూ

ఆందోళనకు విద్యార్థి కార్యాచరణ సంఘం నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 19 — ఆంధ్రప్రదేశ్‌లో ఉర్దూను రెండవ అధికారభాషగా చేయాలని కోరుతూ తాము సాగిస్తున్న ఆందోళనను వచ్చేవారంనుంచి తీవ్రతరం చేయాలని, అందులో భాగంగా పాఠశాలలు కళాశాలలను బహిష్కరించడంతోపాటు సత్యాగ్రహం పాగించాలని ఉర్దు విద్యార్థుల కార్యాచరణ సంఘం నిర్ణయం గైకొన్నది.

న్యాయ శాఖ మంత్రి, రాష్ట్ర ఉర్దు అకాడమీ చైర్మన్ శ్రీ అలీఖ్ షాషా విద్యార్థుల రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని మొన్న సందర్శించారు. ఈ సమస్యను ప్రభుత్వం చాలా శ్రద్ధగా పరిశీలిస్తున్నదని, కొన్ని ప్రాంతాలలో ఉర్దును అధికార భాషగా పరిగణించే విధంగా ఆదేశించడానికి తర్జనలు తీసుకోవడం జరుగుతుందని ముఖ్యమంత్రి తమకు హామీ ఇచ్చినట్టు మంత్రి విద్యార్థులకు తెలియచేశారు.

అయితే, విద్యార్థులు, ఇందుకు సంబంధించిన లెజిస్లేటివ్‌తో సంప్రతింపులు జరపకుండా ఈ విషయమే ఎటువంటి తర్జనభర్జనలు లేకుండా తీసుకున్నా అవి తమకు ఆమోదయోగ్యం కాకపోవచ్చని విద్యార్థి కార్యాచరణ సంఘం స్పష్టం చేసింది.

కార్యాచరణ సంఘం రిలే నిరాహార దీక్ష ప్రారంభించి నిన్నటికి 20 రోజులైంది.

కరీంనగర్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, నిర్మల్, జగిత్యాల తదితర అనేక ప్రాంతాలలో ఇదే విధంగా రిలే నిరాహారదీక్ష శిబిరాలు నిర్వహిస్తున్నారు.

'ఫూల్' కాదు 'ఫుల్' ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 19 — ఇటీవల జరిగిన కామన్వెల్త్ ప్రధానుల మహాసభలను గురించి తాను "తెలివి తక్కువ ప్రకటన" (ఫూల్ స్టేట్‌మెంట్) చేయలేదని, కాని "పూర్తి" (ఫుల్) వివరాలను ప్రకటించానని ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్న ఇక్కడ అన్నారు.

కామన్వెల్త్ ప్రధానుల మహాసభపై తన అభిప్రాయాన్ని గురించి ఒక పత్రికా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు, శ్రీ మొరార్జీ సమాధానమిస్తూ, తాను ఇటీవలకు ఆ విషయంపైపార్లమెంటులో 'పూర్తి' ప్రకటన కావించానన్నారు.

"అది తెలివి తక్కువ (ఫూల్) ప్రకటన కాదు. కాని పూర్తి ప్రకటన" అని మొరార్జీ అన్నారు.

14 అడుగుల సర్పరాజు ఆరోగ్య పరిస్థితి మెరుగుదల

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 19 — శ్రీకాకుళం జిల్లాలో లభించి, ప్రస్తుతం నెహ్రూ జూలాజికల్ పార్కులో చికిత్స పొందుతున్న 14 అడుగుల పొడవు గల "సర్పరాజు" కోలుకొంటున్నాడు.

అంతు ప్రదర్శనశాల క్యూరేటర్ శ్రీ కమలనాయుడు "ఆంధ్రజ్యోతి" ప్రతినిధితో మాట్లాడుతూ, సర్పరాజును పట్టుకొనడానికి, స్థానికులు దానిని హింసించడం వల్ల బాగా దెబ్బలు తగిలాయని, అక్కడి నుంచి ఇక్కడకు జాగ్రత్తగా తీసుకువచ్చినా ఆరోగ్యం దెబ్బతిన్నదని, గత పది రోజులుగా ఎలాంటి ఆహారం తీసుకోకుండా "విస్మరించుకోవడం" వల్ల అది బ్రతికి వుపయోగపడుతుందా అనే అనుమానం వుండేదని చెప్పారు.

నిన్న నుంచి కొద్దిగా ఆహారం తీసుకుంటున్నదని ఆయన చెప్పారు.

ఇంత పొడవు గల సర్పం లభించడం ఇటీవల కాలంలో ఇదే ప్రథమమని ఆయన అన్నారు.

ఎటు వెళ్ళినా మృత్యువు తప్పనిస్థితి

అలెప్పీ, జూన్ 19 — ఇంటిపై మామిడిచెట్టు పడడంవల్ల కూలిపోయిన ఇంటినుంచి ప్రాణ రక్షణ కోసం బయటకు పరుగెత్తుకొచ్చిన 49 సంవత్సరాల మహిళపై తీవ్రమైన గాలికి రెండు కొబ్బరిచెట్లు కూలి పడటంతో దవి పోయింది. అలెప్పీ జిల్లా వున్న ప్రాగ్రామంలో ఈ దారుణ సంఘటన నిన్న మధ్యాహ్నం జరిగింది.

మొన్న వీచిన తుపాను వల్ల ఎరవి పెరూర్ గ్రామంలో ఒక ఇల్లు కూలి మరొక స్త్రీ మరణించింది. జిల్లాలో మరి ఎడుగురు కూడా గాయపడ్డారు.

పెక్కు ఇళ్ళపై తప్పులు గాలికి కొట్టుకుపోయాయి. ఒక పాఠశాల భవనం కూలిపోవడం వల్ల వున్న ప్రాలో ఇద్దరు ఉపాధ్యాయులు, ఇద్దరు విద్యార్థులు గాయపడ్డారు.

ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ ఈనెల 15 వ తేదీన పారిస్‌లో ఫ్రాన్స్ అధ్యక్షుడు గిస్కార్‌డిఎస్టాంగ్‌తో చర్చలు జరిపినప్పటి దృశ్యం

పత్రికా సిబ్బందికి తాత్కాలిక సహాయం

ఏ పత్రికకూ మినహాయింపు వుండదని ప్రధాని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూన్ 19 — సక్రమంగా ఎర్పాటుచేసిన వేతన నిర్ణయ సంఘం ఇచ్చిన తీర్పు ప్రాతిపదికపై ప్రభుత్వం చట్టబద్ధమైన ఉత్తర్వు జారీ చేసిన తరువాత తన ఉద్యోగులకు తాత్కాలిక సహాయం చెల్లించకుండా ప్రభుత్వం ఏ పత్రికనూ మినహాయించదలచాలని ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ స్పష్టంచేశారు. శ్రీ దేశాయ్ నిన్న ఇక్కడ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ ఆ విషయం చెప్పారు.

బంగ్లాదేశ్ కాందిశీకులు

బంగ్లాదేశ్ కాందిశీకుల నెవ్వరినీ వారి అభీష్టానికి వ్యతిరేకంగా వారి దేశం ఎంపోమని శ్రీ మొరార్జీ స్పష్టంచేశారు. తానెవరినీ ఒత్తిడిచేయనని చెప్పారు.

ఉర్దూ భాషాభివృద్ధికి చర్యలు

ఉర్దూభాష అభివృద్ధికి, అధ్యయనానికి సౌకర్యాలు కల్పించగలమని శ్రీ మొరార్జీ చెప్పారు. అయితే దానికి ఏ రాష్ట్రంలోను ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా రెండవ అధికార భాషా ప్రతిపత్తి కల్పించడం సాధ్యం కాదని చెప్పారు.

కేంద్ర మంత్రుల ఆస్తులు

ఆస్తులకు సంబంధించి పలువురు మంత్రుల వివరాలు తమ వద్ద వుండి ఆయన తెలియజేశారు. జనతాపార్టీ మంత్రులు స్వచ్ఛందంగా తమ ఆస్తులు ప్రకటించి, జనతాపార్టీ ఎన్నికల ప్రణాళికలో చెప్పిన మాదిరిగా చిన్న ఇళ్ళలో నివసిస్తున్నారా అన్న ప్రశ్నకు శ్రీ మొరార్జీ పై సమాధానమిచ్చారు.

జర్నలిస్టుల వేజ్‌బోర్డు: ఆరు నెలలలో సాక్ష్య సేకరణ

చైర్మన్ శ్రీ పాలేకర్ వివరణ

హైదరాబాద్, జూన్ 19 — సాక్ష్యాలను సేకరించడానికి జర్నలిస్టుల, నాన్-జర్నలిస్టుల వేజ్ బోర్డులకు కనీసం మరి ఆరు నెలలు పడుతుందని రెండు బోర్డుల చైర్మన్ న్యాయమూర్తి శ్రీ డి. జి. పాలేకర్ తెలియజేశారు.

ఈ రెండు బోర్డులు ఇక్కడి జరిపిన రెండు రోజుల సమావేశంలో జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టులు, వార్తా పత్రికల యాజమాన్యం ప్రతినిధులతోసహా తొమ్మిదిమంది సాక్ష్యాలను విచారించినట్లు శ్రీ పాలేకర్ "సమాచార్" ప్రతినిధికి తెలిపారు.

ఢిల్లీ, బెంగుళూరు, హైదరాబాద్‌లను సందర్శించిన ఈ బోర్డులు దేశంలోని 12 కేంద్రాలు పైగా సందర్శించాలని సంకల్పించినట్లు జస్టిస్ పాలేకర్ చెప్పారు.

నివేదికలను క్రోడీకరించడానికి కూర్చునేముందు సాక్ష్యాలను సేకరించడానికి ఈ రెండు బోర్డులకు కనీసం ఆరు నెలలు పడుతుందని ఆయన అన్నారు.

బీహార్ జనతా అధ్యక్షుడు శ్రీ సిన్హా ఢిల్లీ పయనం

కేంద్ర నాయకులతో చర్చలకై

పాట్నా, జూన్ 19 — బీహార్‌లో జనతా లెజిస్లేటర్ పార్టీ నాయకుని ఎన్నికపై కేంద్ర నాయకులతో చర్చలు జరపడానికి రాష్ట్ర జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ సత్యేంద్రనారాయణ్ సిన్హా ఇక్కడి నుంచి ఢిల్లీ వెళ్ళారు.

నాయకుని ఎన్నుకోవడానికి నూతనంగా ఎన్నికైన లెజిస్లేటర్లు ఆదివారంగాని ఆ తరువాత ఒకటి, రెండు రోజులలో కాని సమావేశం కావచ్చని శ్రీ సిన్హా తెలిపారు

జనతా పార్టీని అధికారంలోకి తీసుకవచ్చిన ప్రజలను, ఇందుకోసం కృషి చేసిన పార్టీ కార్యకర్తలను ఆయన అభినందించారు.

"ప్రజల విశ్వాసం పొందడానికి పార్టీ పునర్నిర్మాణం ముఖ్యం"

కాంగ్రెసు అధ్యక్షుడు బ్రహ్మానంద రెడ్డి వివరణ

న్యూఢిల్లీ, జూన్ 19— ప్రజలతో తిరిగి సేవా సంస్థలకు చెందిన కార్యకర్తలు వుంటారని శ్రీ రెడ్డి చెప్పారు.

గత మూడు దశాబ్దాలుగా కాంగ్రెసు చేసిన సేవలను తుడిచి పెట్టడానికి అనుమతించకూడదని కాంగ్రెసు అధ్యక్షుడు చెప్పారు.

దెబ్బతిన్న పరిశ్రమల పునరుద్ధరణకు పరిశీలక సంఘం

రాష్ట్ర ప్రభుత్వంచే నియామకం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 19— దెబ్బతిన్న పరిశ్రమల పునరుద్ధరణ, సంక్షేమానికి అవసరమైన చర్యలు గైకొనడానికై వాణిజ్యం పరిశ్రమల శాఖ కార్యదర్శి అధ్యక్షుడుగా ఒక సంఘం ఏర్పాటైంది. కేంద్ర ప్రభుత్వం పరహా మేరకు ఈ రాష్ట్రస్థాయి సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సంఘం రాష్ట్రంలోని దెబ్బతిన్న పరిశ్రమల స్థితిగతులను ఎప్పటికప్పుడు పరిశీలించి, వాటి పునరుద్ధరణకు సూచనలు చేస్తుంది.

ఆర్థికంగా నష్టంతో నడుస్తున్న పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి క్షుణ్ణంగా అధ్యయనంచేసి, వాటి పునరుద్ధరణకు నిర్దిష్టమైన సిఫార్సులు చేయడానికి అధికారుల బృందాలను నియమించాయి. ఈ అధికారుల బృందాలు ఇప్పటికప్పుడే ఇలాంటి 17 చిన్నతరహా పరిశ్రమల సమస్యలను అధ్యయనంచేయడం జరిగింది. 80 పరిశ్రమలను గురించి ప్రస్తుతం అధ్యయనం చేస్తున్నారు.

ఆర్థికంగా నష్టంతో నడుస్తున్న పరిశ్రమలకు రెండు మూడేండ్లపాటు కొంత వెసులుబాటు కల్పించడానికై, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ భాగస్వామ్యంకల సంస్థలు తమకు అవసరమైన వస్తువులలో 25 శాతం ఈ పరిశ్రమల నుంచి కొనుగోలు చేయాలని అభ్యర్థించడం జరగవచ్చు.

రాష్ట్ర శాసనసభ అధ్యక్షుల మండలి సభ్యుల నియామకం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 19— శాసనసభ అధ్యక్షుల మండలికి ఈ క్రింది అరుగురు సభ్యులను నియమిస్తూ, సభాపతి శ్రీ రెడ్డి దశరథ రామిరెడ్డి మొన్న ఒక ప్రకటన చేశారు

బడ్జెట్ శాసనసభాకాలానికి శ్రీయుతులు కాజ రామానాయుడు, ఎం. నారాయణ రెడ్డి, టి. బి. ఎస్. ఆనందబాయి, వంకా సత్యనారాయణ, ఎన్. విజయలక్ష్మి, అప్పన్న దొర అధ్యక్ష మండలిలో వుంటారు.

సభాపతి ఈ ప్రకటన చేసిన అనంతరం సభ సోమవారం ఉదయం 8-30 గంటలవరకు వాయిదా పడింది.

రాజన్ కేసులో ముద్దాయిల రిమాండ్ 22 వరకు పొడిగింపు

కోజికోడ్, జూన్ 19— రాజన్ కేసు సందర్భంగా ప్రస్తుతం జ్యుడిషియల్ కస్టడీలో వున్న సస్పెండ్ అయిన డిప్యూటీ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ అయరామ్ పడికల్, టి. వి. మధుసూదనన్, మరి ముగ్గురు పోలీసు అధికారుల రిమాండ్ గడువును వచ్చే 22 వ తేదీ వరకు పొడిగించారు.

దక్షిణ మధ్య రైల్వే రైళ్ళ రాకపోకలలో మార్పులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 19— వచ్చే ఆరో ఐదు ఒకటవ తేదీనుంచి అనేక రైళ్ళరాకపోకలలో మార్పులుచేయాలని దక్షిణమధ్య రైల్వే సంకల్పించింది.

కొన్ని కొత్త రైళ్ళనుకూడా ప్రవేశపెట్టడం జరుగుతుంది. సికింద్రాబాదు, బొంబాయిలమధ్య సరాసరి ఎక్స్‌ప్రెస్ సర్వీసును ప్రవేశపెడతారు. వాడి, రాయచూర్ గుంతకల్ మీదుగా హైదరాబాదు, తిరుపతి మధ్య సరాసరి బ్రాడ్‌గేజ్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రవేశపెడతారు. కొల్హాపురం-బొంబాయిల మధ్య ప్రయాణించే మహాలక్ష్మి ఎక్స్‌ప్రెస్‌కు డీజిల్ ఇంజన్ పొడగించడం కల్పిస్తూ, ప్రయాణ కాలంలో మార్పులతో నడపుతారు.

దక్షిణ మధ్యరైల్వే చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్ శ్రీ వెంకటరామన్ ఈ వివరాలు వెల్లడించారు.

ప్రయాణదూరం పొడిగింపు

గుంటూరు, గుంతకల్లుల మధ్య ప్రయాణించే "అమరావతి ఎక్స్‌ప్రెస్"ను హోస్పేటవరకు పొడిగిస్తారు. గుంటూరు, గదగ్ ప్యాసింజరు రైలును హుబ్లీ వరకు పొడిగించారు. గదగ్, దాగలి కోటల మధ్య నడిచే ప్యాసింజరు రైళ్ళను బనవాసి బెగెవాడిరోడ్డు (తల్గి)వరకు పొడిగించారు.

విజయవాడ — గుడివాడ ప్యాసింజరు రైళ్ళను బీమవరం వరకు పొడిగించారు. విజయవాడ — రేపల్లెల మధ్య అదనంగా ఒక రైలును ప్రవేశపెడతారు. హుబ్లీ — ధార్వారల మధ్య సర్వీసులను ఎక్కువ చేయాలన్నది కూడా ఈ ప్రతిపాదనలో వున్నాయి.

తదితర ముఖ్యమైన మార్పులను గురించి శ్రీ వెంకటరామన్ ఈ విధంగా తెలియచేశారు.

మద్రాసు-బొకారో ఎక్స్‌ప్రెస్ రైళ్ళు బీమవరం, గుడివాడల మీదుగా వెళ్ళడానికి బదులు ఏలూరు మీదుగా నడిపాలని సంకల్పించారు. గూడూరు — విజ్రగుంట ప్యాసింజరు రైళ్ళను ఒంగోలు వరకు పొడిగిస్తారు.

టెలిఫోన్ సౌకర్యానికి 1,90,477 దరఖాస్తుల పెండింగ్

న్యూఢిల్లీ, జూన్ 19—దేశం మొత్తంలో టెలిఫోన్ కనెక్షన్లకోసం ఈ సంవత్సరం ఏప్రిల్ 30 వ తేదీ వరకు 1,90 477 దరఖాస్తులు పెండింగ్‌లో వున్నాయి.

పెద్ద టెలిఫోన్ జిల్లాల విషయంలో తప్ప. ఇప్పుడు వున్న బాకీలకు 1977-78 సంవత్సరంలో టెలిఫోన్ సౌకర్యాన్ని కల్పించగలమని కేంద్ర కమ్యూనికేషన్ శాఖమంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ మొన్న లోక్‌సభలో తెలియజేశారు.

జనతా లెజిస్లేచర్ పార్టీల నాయకత్వం

శ్రీ చంద్రశేఖర్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూన్ 19— వివిధ శాసనసభలలోని జనతా పార్టీలకు శాసనసభలకు ఎన్నికైన వారే నాయకులుగా వుండాలన్న గట్టి నిబంధన ఏదీ లేదని జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ స్పష్టంచేశారు.

సమాచార్ విలేకరితో ఆయన మాట్లాడుతూ లెజిస్లేటర్ జనతా పార్టీలు కోరివిల్లయితే శాసనసభ్యుడు కాని వారిని కూడా నాయకుడుగా ఎన్నుకోవచ్చునని పేర్కొన్నారు.

ఉత్తరప్రదేశ్ లెజిస్లేటర్ జనతాపార్టీ ఆదివారంనాడు లక్నోలో సమావేశమై నప్పుడు పరిశీలకుడుగావార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణహెగ్డే వెళ్ళగలరని తెలుస్తున్నది.

వివిధ రాష్ట్రాల శాసనసభల సమావేశాలకు ఈ క్రిందివారుపరిశీలకులుగా వెళ్ళగలరు : రాజస్థాన్‌కు శ్రీ మధులిమాయే, మధ్యప్రదేశ్‌కు శ్రీ రూపీరే, బీహార్ శ్రీ నానాజీ దేశ్‌ముఖ్, పశ్చిమ బెంగాల్‌కు శ్రీమధు దండవతే, హిమాచల్‌కు శ్రీబహుగుణ, ఒరిస్సాకు శ్రీ సికిందర్‌భక్త్, ఢిల్లీకి శ్రీ సురేంద్రమోహన్ పరిశీలకులుగా పెడతారు.

శాసనసభలో జనతాపార్టీ నాయకులను ఎన్నిక చేసే పద్ధతి గురించి నిర్ణయించడానికి పార్టీ కార్యకార్యవర్గం నేడు సమావేశం జరుపుతుంది.

అతివృష్టి వల్ల భవనం కూలి 8 మంది మృతి

బెల్గాం, జూన్ 19— అధిక వర్షాలవల్ల మొన్న తెల్లవారుజామున కార్వార్‌లో ఒక భవనం కుప్పకూలి, మరొక సందర్భంలో గోడ కూలిపోగా ఎనిమిదిమంది మరణించారని, ఇద్దరు గాయపడ్డారని తెలియచేస్తుంది.

ఆ రోజు రాత్రి భారీవర్షం కురవడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని, తప్పిపోయిన వారందరు నిద్రగాంక్రిం అని, శిథిలాల నుంచి మృతదేహాలను వెలికి తీశారని పోలీసులు చెప్పారు. గాయపడిన ఇద్దరు స్త్రీలను ఆసుపత్రిలో చేర్చారు.

అగ్నిప్రమాదంలో ఆరుగురి మృతి

సిమ్లాలో దుర్ఘటన

సిమ్లా, జూన్ 19— నిన్న ఉదయం ఇక్కడ అందమైన ఒక భవంతి మొదటి అంతస్తులో గల హోటల్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో ఆరుగురు దుర్మరణం పాలయ్యారు.

అగ్నిమాపకదళం సిబ్బంది కృషివల్ల మంటలు అదుపులోకి వచ్చాయి. తప్పిపోయిన ఆరుగురిలో నలుగురు సజీవంగా దహనమయ్యారు. వారు నిద్రపోతుండగా ఈ ప్రమాదం జరిగింది. మరొకరు మంటల నుంచి తప్పించుకునే ప్రయత్నంలో తప్పిపోయారు. మరొకవ్యక్తి మంటలు చూసి గుండె ఆగి మరణించాడు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
భారీ నీటివనరుల శాఖ
నాగార్జునసాగర్ ప్రాజక్టు కుడికాలువ నాగార్జునసాగర్ కెనాల్సు సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయము, ఒంగోలు.

టెండరు నోటీసు

నెం. 3/77-78 తేది 16-6-77

"డిపార్టుమెంటు వారు సప్లయిచేసిన టెండరు షెడ్యూల్సుకు విన్నమ్రుగా వర్షిన టెండర్లను పూర్తిగా ఉపసంహరించడమైనది."

ఈ దిగువ పేర్కొనబడిన లమ్సమ్ కాంట్రాక్టు పనులకుగాను సీలువేసిన టెండర్లు క్రింద సూచించిన పనులకు ఎదురుగా సూచించిన విధముగా రెండవ తరగతి మరియు ఆ పైతరగతి రిజిస్టర్డు సివిల్ కాంట్రాక్టర్లు నుండి పేరుగాంచిన సంస్థల నుండి మరియు నాగార్జునసాగర్ కెనాల్సు సూపరింటెండింగ్ ఇంజనీరు, ఒంగోలు వారిచే అంగీకరింపబడిన కంట్రాక్టర్ల నుండి పేరు సూపరింటెండింగు ఇంజనీరు వారిచే ఒంగోలులో వారి కార్యాలయమునందు తే. 21-7-77, 15 గంటలవరకు తీసుకొనబడును, అదేరోజున 16-30 గంటలకు టెండర్లు తెరువబడును.

క్ర. నెం.	పని పేరు	దరావతు సొమ్ము	పే అండ్ అక్కౌంట్సు ఆఫీసరు	టెండరు ఫారముల ఖరీదు	కనీస అర్హత	టెండరు పెట్టు ఉరు కాంట్రాక్టరు తరగతి
1	ఒంగోలు బ్రాంచి కాలువ కి.మీ. 0 56 నుండి 11.26 (మై. 6-7-360 నుండి 7/0) వరకు త్రవ్వుట మరియు యీ రీచిలోగల 4 మాసనరీ కట్టడములు కట్టుట,	10,660/—	పే అండ్ అక్కౌంట్సు ఆఫీసరు, ఒంగోలు	రు. 80-00	12 నెలలు	రెండవ తరగతి మరియు ఆపైన
2.	ఒంగోల బ్రాంచి కాలువ కి.మీ. 26 54 నుండి 28 15 (మై 16/4 నుండి 17/4) వరకు త్రవ్వుట మరియు యీ రీచిలోగల 4 మాసనరీ కట్టడములు కట్టుట,	14,700/—	— డిటో —	92.00	-డిటో-	— డిటో —
3.	ఒంగోలు బ్రాంచి కాలువ కి. మీ. 28 15 నుండి 29 76 (మై 17/4నుండి 18/4) వరకు త్రవ్వుట మరియు యీ రీచిలోగల ఒక మాసనరీ కట్టడము కట్టుట.	11 460/—	— డిటో —	73. 00	-డిటో-	— డిటో
4.	ఒంగోల బ్రాంచి కాలువ కి.మీ. 31 21 నుండి 31 80 (మై. 19 3 157 నుండి 19.6 110) వరకు త్రవ్వుట.	10 150/—	— డిటో —	66-00	-డిటో-	— డిటో
5	ఒంగోల బ్రాంచి కాలువ కి.మీ. 31 80 నుండి 32 48 (మై. 19 6 110 నుండి 20 1.325) వరకు త్రవ్వుట.	10 260/—	— డిటో —	66.00	-డిటో-	— డిటో

టెండరు పారముల కొరకు దరఖాస్తులు నాగార్జున సాగర్ కెనాల్సు సర్కిలు, సూపరింటెండింగ్ ఇంజనీరు, ఒంగోలు వారి పేర పెట్టుకొనవలెను.

దరఖాస్తుతో టెండరుపారముల ఖరీదు నార్మలగదిలో చూపిన విధముగా బ్యాంకు డిమాండు డ్రాఫ్టు పే అండ్ అకౌంట్సు ఆఫీసరు, నాగార్జున సాగరు ప్రాజెక్టు ఒంగోలు వారిపేర తీసికొని జతపరచవలెను ఎదురుగతిలో రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు విధిగా జతపరచవలెను

టెండరు పారములకొరకు దరఖాస్తులు. తే. 6-7-77 సాయంకాలము 5 గం॥ వరకు తీసుకొనబడును.

టెండరు పారములు కార్యాలయము పనిచేయు దినములలో 12-7-77 నుండి 16-7-77 వరకు నాగార్జున సాగరు కెనాల్సు సర్కిల్, సూపరింటెండింగు ఇంజనీరు కార్యాలయము ఒంగోలు వద్ది ఇవ్వబడును.

నాగార్జునసాగర్ కెనాల్సు సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరు ఒంగోలు వారికి ఏ టెండరు నైనను లేదా అన్ని టెండర్లను ఏ విధమయిన సంజాయిషీ ఇవ్వనవసరం లేకుండా పరాకరించుటకు అధికారము కలదు. టెండర్లు పారముల ఖరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు.

స్థలము, ఒంగోలు
తేదీ: 16-6-1977

సూపరింటెండింగ్ ఇంజనీర్,
నాగార్జునసాగర్ కెనాల్సు, ఒంగోలు.

భీమవరంలో మంచినీటికి పాట్లు అవస్థలు: కుళాయిలనుంచి తోక పురుగులు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భీమవరం, జూన్ 19—ఇటీవల సుమారు 20 రోజుల నుంచి ఎర్పిపు గోదావరి జిల్లా భీమవరం మునిసిపాలిటీ ఆధీనంలో నడుపుతున్న మంచినీటి కుళాయిలలో మంచినీరు మురికిగా వస్తున్నది

చిన్న తోకపురుగులు కూడా వస్తున్నాయి.

మునిసిపాలిటీవారు నీటిని విలువచేసే టాంకులను క్లీనింగ్ పౌడరుతో శుభ్రపరచడంకాని, నీటిలో క్లోరిన్‌ను కలపడంకాని చేయడంలేదు.

ఈ నీటిని త్రాగడానికి వట్టణ ప్రజలు తీయాందోళనలు చెందుతున్నారు. అంటువ్యాధులు ప్రబలగలవనికి భయపడుతున్నారు.

భీమవరం మధ్య భాగంలో మంచినీటి చెరువులు వున్నాయి. ఈ చెరువులకు మునిసిపాలిటీవారు ఏంట కాల్వలమంచి మంచినీటిని నింపే ఆవకాశాలు వున్నాయి. మంచినీటిని పరపరాచేయడంలో అశ్రద్ధ చేస్తున్నారు. చెరువులన్నీ పూర్తిగా పాడై పోయి నిరుపయోగంగా వున్నాయి.

ప్రజలు మంచినీటికి చాల అవస్థలు పడుతున్నారు.

ఆలేరులో డాక్టర్ యాదిరెడ్డి అరెస్టు

మైక్రోస్కోప్ దొంగతనం చేశాడన్న ఆరోపణపై

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

వరంగల్లు, జూన్ 19— విసేల్ మెడికల్ వార్డు నుంచి మైక్రోస్కోప్ అపహరించారన్నవారోపణపై ఆలేరులో ప్రైవేటు డిస్పెన్సరీ నిర్వహిస్తున్న డాక్టర్ యాదిరెడ్డిని, ఎం. జి. ఎం. ఆస్పత్రిలో వర్క్‌గా శిక్షణ పొందుతున్న కుమారి ఏ. హేమా వతినిని అరెస్టు చేసినట్లు పట్టణ పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ రిమాజుద్దీన్ పత్రికలవారితో చెప్పారు.

వీరిద్దరినీ మున్సిఫ్ మేజిస్ట్రేట్ శ్రీ మదుసూదనరెడ్డి ఎదుట హాజరు పరచగా ఆయన వీరిద్దరికీ జూడీషియల్ కస్టడీకి ఎంపినట్లు అయిన వివరించారు.

డాక్టర్ యాదిరెడ్డి ఆరునెలల క్రితం వరకు స్థానిక ఎం. జి. ఎం. ఆస్పత్రిలో హౌస్‌సర్జన్‌గా వున్నారని, అప్పుడు ఆయన వద్ద శిక్షణపొందుతున్నకుమారి హేమ వతినికి వివాహిత సంబంధాలు వుండేవని, ప్రజాసేవ డిస్పెన్సరీ పెట్టినతర్వాత ఆమె సహాయంతోనే మైక్రోస్కోప్ అపహరించి వట్టు ఆరోపించబడిందని ఇన్‌స్పెక్టర్ వివరించారు.

మైక్రోస్కోప్ అపహరించబడినట్టు ఆస్పత్రి సూపరింటెండెంటు శ్రీ ప్రసాదరావు 9 వ తేదీన ఏర్పాటుచేయగా 11వ తేదీన ఆలేరు వెళ్ళి డాక్టర్ యాదిరెడ్డిని, కుమారి హేమవతినిని అరెస్టు చేసినట్టు వారిమంచి మైక్రోస్కోప్‌కూడా స్వాధీనం చేసుకొన్నట్టు ఆయన వెల్లడించారు.

వేకోపాలిటీ మంచి దిగుమతి చేసుకొన్న ఈ మైక్రోస్కోప్ విలువ సుమారు ఏడు వేల రూపాయలు వుంటుందని అంటన.

వర్గీకృత ప్రకటనలు

పోయినది.

నిన్నెకొమ్ము. తొలిచూడిపట్టి ముందు కాళ్ళకు రాగి వెంట్రుకలు. వెనక కాళ్ళకు ఎర్రబట్టా. తోకమీద చుక్క వుంటుంది. 12 రోజుల క్రితం పోయినది. ఆచూకీ తెలిసిన వారికి తగిన బహుమతి యివ్వబడును.

గోళ్ల పాములు

పెనమలూరు, కృష్ణాజిల్లా

పెండరు నోటీసు

గ్రామపంచాయితీ కార్యాలయం, లక్ష్మీపురం ఆర్. ఓ. సి. నెం. 12/77 A1 Dt 16-6-77

దిని తాలూకా లక్ష్మీపురం గ్రామ పంచాయతీ కార్య నిర్వహణాధికారి గారిచే గాని వారిచే అనుమతి పొందిన మరియొకరిచే గాని ది 29-6-77వ తేదీ సాయంత్రము గం॥ 3.00వ వరకు లక్ష్మీపురం గ్రామ పంచాయతీ ఆఫీసు వద్ద ఈ క్రింది పనికి పిడ్డా పెండర్లు స్వీకరించబడును. స్వీకరించబడిన పెండర్లు అదే రోజు సాయంత్రము గం॥ 3-10 నిలకు హాజరుగానున్న పెండరుదార్ల సమక్షమున తెరువబడును.

గాన పెండరు దాఖలు చేసికొన గోరువారు సదరు పనికి ఎదురుగా చూపబడిన పెండరు డిపాజిట్ చెల్లించి పెండర్లు దాఖలు చేసికొన వచ్చును. పెండరు షరతులు మరియు యితర వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలిసి కొనవచ్చును. ఈ పంచాయతీ రిజిష్టర్డు కంట్రాక్టర్లు మాత్రమే పెండర్లు దాఖలు చేసి కొనుటకు అర్హులు.

పనిపేరు : రామానగరంలో 6 వ నెం॥కాలువ నుండి బరియల్ గ్రౌండుకు వెళ్ళు రోడ్డుకు మెటలు వేయుట

ఎస్టిమేటు మొత్తం : రు. 6100/-

చెల్లింపవలసిన సొమ్ము : రు. 305-00/-

(సం) యమ్. వెంకటేశ్వరరావు, సర్పంచ్ మరియు కార్యనిర్వాహక అధికారి ఇన్‌చార్జి.

అత్యాచారాలపై దర్యాప్తుకు అధికారుల సహకారం

ప్రధాని మొరార్జీ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 18— అత్యయిక పరిస్థితిలో జరిగిన అత్యాచారాలపై దర్యాప్తు జరుపుతున్న కమిషన్ ఏమిచేయడం, సహకరించడానికి అధికారులు ముందుకు రానందున కష్టసాధ్యం వున్నదని ఒక విలేకరి పేర్కొనగా, "మీరు ఊహిస్తున్నారు." అని ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ పై దిక్కుడ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో అన్నారు.

అధికారులతో అధిక సంఖ్యాకులు దర్యాప్తు కమిషన్‌కు వ్యతిరేకంగా కుమ్మక్కు అయినవారని తాను భావించడం లేదని ప్రధాని అన్నారు.

"కొత్త అధికార ముఠా"

ప్రభుత్వంలో "కొత్త అధికార ముఠా" గురించి కొందరు అధికారులు ఫిర్యాదు చేస్తున్నారని పేర్కొనగా, "ఆ అధికారు లెవరో మీరు చెబితే ఆ ముఠాపై నేను దర్యాప్తు తీసుకుంటాను" అని శ్రీ దేశాయ్ అన్నారు.

ఏ మంత్రిత్వ శాఖలోని అధికార వర్గాలనీ గల్లంతు అయినట్టు కనుగొనలేదని, వాటిని తొలగించు చేయడం గురించి నివేదిక లేదని శ్రీ దేశాయ్ అన్నారు.

న్యాయమూర్తులపై పూర్వపు ప్రభుత్వం తయారుచేయించిన రహస్య నివేదికల ప్రస్తావనపరాగా అని మూయంకావడమే తనకు హర్షదాయకమని, వాటిని చూడడం కూడా తనకు ఇష్టంలేదని అయన అన్నారు.

శాంతి భద్రతల పరిస్థితి

జనతా పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి సర్వత్రా శాంతి భద్రతల పరిస్థితి నివ్వమించిందన్న అభిప్రాయంతో అయన ఏకీభవించలేదు.

గత రెండు నెలలో రాజధానిలో పరిస్థితి బాగా మెరుగవుతున్నదని. బీహార్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత గమనార్హం ప్రాంతంలో పరిస్థితి మెరుగు కాగలదని అయన అన్నారు.

నాగాలాండ్ భారతదేశంలో అంతర్భాగమనే విషయం అంగీకరించి ప్రవాసం నుంచి దేశానికి తిరిగి రావడంపై అజ్ఞాతంగా నాయకుడు ఎ. జెడ్. ఫిజో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేయలేదని అయన అన్నారు.

ఉర్దూ భాషకు సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని. అయితే దానికి రెండవ భాష ప్రతిపత్తి ఇవ్వాలని ఏ రాష్ట్రంలోను ప్రజలు కోరడంలేదని అయన అన్నారు.

రాజ్‌నారాయణ్ రాజీనామా చేయాలనడం అర్థరహితం

రాయబరేలీ పార్లమెంటరీ నియోజకవర్గంలో అసెంబ్లీ నియోజకవర్గాలన్నిటిలో ఇటీవల ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులే ఎన్నికైనందున, అక్కడి నుంచి లోక్‌సభకు ఎన్నికైన కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ రాజ్‌నారాయణ్ రాజీనామా చేయాలని ఒక జనతాపార్టీ కార్యకర్త అభ్యర్థనపై వ్యాఖ్యానించమని కోరగా, "అది అర్థరహితమైన కోరిక" అని ప్రధాని అన్నారు.

ఎన్నికైన సభ్యుని ఉపసంహరణ (రీకాల్) అవరణ సాధ్యమైనది కాదని అయన అన్నారు.

తమిళనాడులో జనతా పార్టీ పరాజయానికి ప్రస్తావిస్తూ నివిష్మత్తులో పార్టీ మరింత వివేకంతో మెలగాలనే గుణపాఠంనేర్పాయని అయన అన్నారు.



లండన్‌లో బ్రిటిష్ మాజీ ప్రధానులు హెరాల్డ్ మాక్మిలన్, సర్ అలెక్‌డగస్ హ్యూమ్‌లతోను, మైకెల్ ఫుట్, లార్డ్ మౌంట్ బాటెన్‌లతో ప్రధాని మొరార్జీ దేశాయ్

గూడూరులో ఉచిత నేత్ర చికిత్సా శిబిరం ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు, జూన్ 19 — గూడూరు రోటరీక్లబ్ ఏర్పాటుచేసిన సారంగం సుందరరామయ్య స్మారక నేత్రచికిత్సా శిబిరానికి సబ్‌కలక్టర్ శ్రీ కె. కె. ఐంగార్ ప్రారంభోత్సవం చేశారు.

క్లబ్ అధ్యక్షుడు శ్రీ అళ్ళరెడ్డి స్వాగతం సుందరరెడ్డి ముఖ్య అతిథికి స్వాగతం చెప్పారు. జిల్లా కలెక్టరు, ఇంగ్లండ్‌లోని నార్థ్‌సైటన్ రోటరీక్లబ్ చేసిన సహాయంతో ఈ శిబిరాన్ని నడుపుతున్నట్టు ఆ యన తెలియజేశారు. స్వర్గీయ సారంగం సుందరరామయ్య స్మారకార్థం శ్రీ నాగేశ్వరరావుకూడా సహకారం చేసినట్టు అయన తెలియజేశారు.

సబ్ కలెక్టర్ శ్రీ ఐంగార్ ప్రసంగిస్తూ రోటరీక్లబ్ చేస్తున్న సేవలను ప్రస్తుతించారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బాబా మొహిద్దీన్ మాటాడుతూ, శిబిరం జయప్రదంగా కొనసాగడానికి తమ శాఖ పూర్తి సహకారం, తోడ్పాటు యిస్తుందని చెప్పారు. ఇంకా ఎక్కువ శిబిరాలను నిర్వహించాలని కోరారు.

నేత్ర చికిత్సా నిపుణులు, డాక్టర్ల బృందం నాయకుడు డాక్టర్ పి రిమురామరెడ్డి ఈ శిబిరం జిల్లాలో తాము నిర్వహించినవాటిలో 20 వదని తెలియజేశారు.

డాక్టర్ కె. సీతారామయ్య వందన సమర్పణచేశారు.

ఈ శిబిరం వచ్చే 25 వ తేదీ వరకు నిర్వహిస్తారు. ఆంధ్ర మహిళా మండలి సాంస్కృతిక సమ్మేళనం. ఇతర సేవా సంస్థలు ఈ శిబిరం నిర్వహణలో పూర్తిగా సహకరిస్తున్నాయి.

ఈ శిబిరంలో డాక్టర్లు టి. రవీంద్రనాథ్ రెడ్డి, వి. శివకుమారి రెడ్డి, జి. పట్టాభి రామరెడ్డి, ఎస్.వి. సుబ్రహ్మణ్యం, ఎస్. గోశ్వరరావు పని చేస్తున్నారు.

తిరుమలలో ఉచిత కాటేజి గదుల నిర్మూలన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరుపతి, జూన్ 10 — తిరుమలలోని పాతకళ్యాణకట్టకు ఎదురుగా కొత్త క్యాంటీన్ నిర్మించడానికై తిరుమల తిరుపతి దేవస్థానం ఇంజనీరింగ్ శాఖ అధికారులు మూడు నెలల క్రితం అక్కడి ఉచిత కాటేజి గదులను నడకొట్టించారు.

యాత్రికులకు ఉచిత వసతి సౌకర్యాలు కల్పించడానికి ఉద్దేశించిన ఈ కాటేజిల నిర్మాణానికి దాతలు విరాళాలు ఇచ్చారు. కాటేజిల నిర్మాణానికై ఆర్థిక సహాయం చేసిన దాతలకు ఈ విషయం గురించి వారు ఇంతవరకు తెలియచేయలేదు. ఆ దాతలపేర్లు ఇంజనీరింగు శాఖ వెల్లడించడంలేదు. మరి అయిదు కాటేజి గదులను ఎడగొట్టిస్తారని తెలుస్తున్నది.

స్లీడరుగుమాస్తాలసమ్మె

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, జూన్ 19 — స్థానిక స్లీడరు గుమాస్తాలు వెలువరి జీతంకొసం విన్న ఇక్కడ సమ్మె చేశారు. కోర్టు పనిచేస్తుండగా గుమాస్తాలు నినాదాలు చేశారు.

25 లక్షల ఖర్చుతో రాజమండ్రిలో లారీ కాంప్లెక్స్

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, జూన్ 19— పట్టణంలో మంచినీటిని అదనంగా సరఫరా చేయడానికి అయిదు లక్షల రూపాయల ఖర్చుతో మంచి నీటి రిజర్వాయర్ నిర్మాణం చేయమన్నామని మునిసిపల్ కమిషనర్, స్పెషల్ ఆఫీసర్ శ్రీ ఎ. మల్లారావు మొన్న ఇక్కడ ప్రకటించారు. ఈ రిజర్వాయర్‌లో నాలుగు లక్షల గ్యాలన్ల నీరు నిల్వచేయవచ్చని అయన అన్నారు.

పట్టణం పశ్చిమంలో మారంపూడి బైపాస్‌రోడ్డు దరిన 20 ఎకరాల ప్రత్యేక స్థలంలో 25 లక్షల రూపాయల ఖర్చుతో లారీ కాంప్లెక్సు నిర్మాణం జరుగగలదని కూడ స్పెషల్ ఆఫీసర్ తెలియచేశారు. లారీలకు ఎకల నడుపాయలు చేయగల సర్వ సౌకర్యాలు ఈ కాంప్లెక్సులో ఏర్పాటు జరుగుతాయని అయన అన్నారు.

పట్టణంలో ఏర్పాటైన మురుగు నీటి పథకాన్ని గురించి అయన వివరిస్తూ దాదాపు కాలంగా తూములు పరిశుభ్రం చేయకపోవడం మురుగు కాల్వలలో నీరు సరిగా పోవడంలేదని అయన విచారం వెలిబుచ్చారు.

పట్టణంలోని ఇన్నిస్ పేట జనవిజ్ఞాన సేవాసమితి ఆధ్వర్యంలోని పిల్లల లైబ్రరీ సమితి కమిషనర్ ప్రారంభోత్సవం చేశారు. సమితి కార్యదర్శి శ్రీ ఎ. వి. కృష్ణారావు నివేదికను సమర్పించారు. సమితి అధ్యక్షులు డాక్టర్ పి. కృష్ణమూర్తి సదస్సులకు స్వాగతం పలికారు.

విశాఖ ఎ. వి. ఎన్. కళాశాల విద్యార్థుల ప్రగతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, జూన్ 19— ఈ ఏడాది పరీక్ష వలితాలలో స్థానిక ఎ.వి.ఎన్. కళాశాల కడదిన సంవత్సరాల వలితాలను అధిగమించింది. ఇంటర్మీడియెట్ పరీక్షలలో ఈ సంవత్సరంలో 233 మంది విద్యార్థులకు 80 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. గత సంవత్సరం 204 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరవగా 46 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు.

ఈ సంవత్సరం బి.ఎస్.సి. పరీక్షలకు 71 మంది హాజరవగా 28 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులవగా గత సంవత్సరం 50 మందికి ఏడుగురు మాత్రమే ప్రథమ శ్రేణిలో కృతార్థులయ్యారు. గత సంవత్సరంలో 50 మంది బి.కామ్ పరీక్షలకు హాజరవగా ప్రథమ శ్రేణిలో ఎవరూ కృతార్థులవలేదు. అయితే, ఈ సంవత్సరం 50 మందికి అయిదుగురు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు.

ఈ ఏడాదికాని గత ఏడాదిగాని బి. ఏ పరీక్షలలో ప్రథమ శ్రేణిలో ఎవరూ కృతార్థులవలేదని ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. విశ్వనాథం విన్న తెలియజేశారు.

సాంఘిక న్యాయంకోసం పేదల కృషి

రంగాపురంలో మంత్రి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మహబూబ్‌నగర్, జూన్ 19 — ఇటీవల కల్వకుర్తికి 14 కిలోమీటర్ల దూరాన వున్న రంగాపురంలో గంగపుత్ర సహకార సంఘం సమావేశం జరిగినది.

రాష్ట్ర హరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పి. మహేంద్రబాబు, మత్స్యశాఖ మంత్రి శ్రీ ముమస్వామి పాల్గొన్నారు.

వెనుకబడిన వర్గాలవారు ఇక ముందు సాంఘిక న్యాయం పొందడం హక్కుగా భావించి కృషిచేయాలని మంత్రి శ్రీ మహేంద్రబాబు చెప్పారు.

వెనుకబడిన వర్గాలవారు విద్యా విషయకంగా, సాంఘికాభివృద్ధి విషయకంగా ముందంజ వేయాలని మంత్రి శ్రీ ముమస్వామి కోరారు.

మత్స్యశాఖ డైరెక్టరు డాక్టరు శ్రీ ఎస్. నాగరాజ్ గతపరి మత్స్య పరిశ్రమాభివృద్ధి విషయంలో 40 కోట్లు ఖర్చుకాగా, ఈ సారి అది 1.5 కోట్లకు పెరిగినదని, ఇంకా ఇది 35 లక్షలతో విస్తృతంకావలసి వున్నదని తెలిపారు.

సభలో శ్రీ రమువతిరావు, శ్రీ ఎం. లింగారెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

వైలాన్ వలసను 25 మందికి, మూడు గ్రామాలకు చెందిన 114 మందికి ఇండ్ల స్థలాలను శ్రీ ముమస్వామి పంపిణీ చేశారు.

గ్రామాభివృద్ధి కార్యకర్తల సమ్మేళనం

మహబూబ్‌నగర్, జూన్ 19—గ్రామాభివృద్ధి కార్యకర్తల అయిదవ వార్షిక సమ్మేళనం ఇక్కడ ఇటీవల జరిగినది. జిల్లా కలెక్టరు శ్రీ వి. ఆనందరావు దీనిని ప్రారంభించారు.

తెలంగాణా విడి.ఓ.ల సంఘం అధ్యక్షులు శ్రీ పి. నాగభూషణం స్వాగతం పలికారు.

తెలంగాణా నాన్‌గెజిటెడ్ యూనియన్ హైదరాబాద్ శాఖ అధ్యక్షులు శ్రీ జగన్ మోహన్‌రావు సభకుఅధ్యక్షత వహించారు.

శ్రీ నారాయణరావు తీర్మానాలను చదివారు. శ్రీ హనుమంతు వార్షిక నివేదికను సమర్పించారు.

విదేశీ మద్యం పట్టివేత

కాకినాడ, జూన్19—కస్టమ్స్ కలెక్టర్ శ్రీ కె. వి. సుబ్బారావు ప్రత్యక్ష పర్యవేక్షణలో కస్టమ్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీ టి. ఎస్. ప్రసాద్ విన్న ఒక లోటుపాటు వెంటాడి 15 వందల రూపాయల విలువైన విదేశీ మద్యం టిపొడి స్వాధీనంచేసుకొన్నారు. ఈ సందర్భంగా అయిదుగురిని అరెస్టుచేసి ప్రశ్నిస్తున్నారు.

ఇదే అధికారులు మొన్న ఒక పడవ నుంచి 16 వందల రూపాయల విలువైన వస్త్రాలను స్వాధీనంచేసుకున్నారు.

ఇల్లెందులో పెక్కు అగ్నిప్రమాదాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఖమ్మం, జూన్ 19 — ఖమ్మం జిల్లా ఇల్లెందు తాలూకాలో పెక్కుచోట్ల ఇటీవల అగ్నిప్రమాదాలు జరిగాయి.

రాయమాధవరం గ్రామంలో 32 ఇండ్లు అగ్ని ప్రమాదానికి గురయినవి.

11 వ తేదీన రాగలోయినగూడెంలో 12. ఇండ్లు, రొంపేడులో 27. ఇండ్లు, ఇల్లెందులో 5. ఇండ్లు అగ్ని ప్రమాదానికి గురయినవి.

అగ్నిప్రమాదం జరిగి నిరాశ్రయులైన ప్రతివారికి 120 రూపాయలు నగదు పంపిణీ చేశారు.

బలహీనవర్గాలకు ఇళ్ళ స్థలాల పంపిణీ

ఇల్లెందు తాలూకా ముత్తర్లు, సోపారం, కొమ్మివేపల్లి, తాళగూడెం, అంజనవరం గ్రామాల బలహీనవర్గాలవారికి ఇళ్ళ స్థలాలు పంపిణీచేశారు.

రైతులకు శిక్షణ

ఖమ్మంజిల్లా ఇల్లెందు తాలూకా సీతారాంపురం గ్రామంలో క్రిమిసంహారక పరికరాల వినియోగంలో 60 మంది రైతులకు వ్యవసాయ శాఖ శిక్షణ నిస్తుంది.

వ్యవసాయ శాఖ ఎ పి పైంట్ డైరెక్టర్ శ్రీ యం.ఎ. హై నాయకత్వంలో వ్యవసాయశాఖాధికారులు శ్రీ పురుషోత్తం తదితరులు శిక్షణనిస్తారు.

రేగులగూడెం చెరువు నిర్మాణం పూర్తి

ఇల్లెందు తాలూకాలో రేగులగూడెం చెరువు నిర్మాణం పూర్తయింది.

ఈ చెరువు రాబోవు ఖరీఫ్ పంటకు నీటిని విడుదలచేయడానికి సిద్ధంగా వుంది.

రెండులక్షల ఖర్చుతో నిర్మించిన ఈ చెరువు 80 ఎకరాలకు నీరు అందించగలదని ఇంజనీరు శ్రీ బి. సీతారాములు తెలిపారు.

బలహీనవర్గాలకు ఋణాలు

ఇల్లెందు తాలూకాలో పోతలతండా, పురికాయపల్లి సత్యనారాయణపురం గ్రామాలలోని బలహీనవర్గాలవారికి 16 వేల రూపాయల ఋణాలను హైదరాబాద్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ శ్రీ డి. కోటేశ్వరరావు పంపిణీ చేశారు.

ఉత్తమ పంచాయతీగా తిమ్మారావుపేట

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఖమ్మం, జూన్ 19— ఖమ్మంజిల్లా ఇల్లెందు తాలూకాలో ఉత్తమ పంచాయతీగా తిమ్మారావుపేట ఎన్నికయినట్టు పంచాయతీ విస్తరణాధికారి శ్రీ అదం తెలిపారు.

ఉత్తమ పంచాయతీగా ఎన్నికయిన తిమ్మారావుపేట పంచాయతీకి 200 రూపాయలు బహుమతి నిచ్చారు.

ముదిగొండలో ఏడు ఇళ్ళు దగ్ధం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గోపినేనిపల్లి, జూన్ 19 —ఇక్కడికి అనతి దూరానగల ముదిగొండలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో వ్యవసాయ కుటుంబాలకు చెందిన ఏడు ఇళ్ళు దగ్ధమయ్యాయి.

ఖమ్మం నుంచి అగ్నిమాపక కేంద్రం అధికారి శ్రీ జి. ప్రభాకరరెడ్డి, ఆయన సిబ్బంది హుటాహుటిన వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు.

నభలు — సమావేశాలు

తాడేపల్లిగూడెం, జూన్ 19—పశ్చిమ గోదావరి యువజనతా సమావేశం. ఈ నెల 20 తేదీ సాయంత్రం 4 గంటలకు రైస్ మిల్లర్స్ భవనంలో జరుగును. ఆంధ్రప్రదేశ్ యువజన అధ్యక్షుడు జిల్లా యువజనతా ఎన్నికలు చేస్తామని రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ మంకర మురళీధరరావు తెలియచేశారు.

* * *

కాకినాడ, జూన్ 19— తూర్పుగోదావరిజిల్లా యువజనతా సమావేశం కాకినాడ టౌనహాలులో ఈ నెల 20వ తేదీ సాయంత్రం 4 గంటలకు జరుగును. ఆంధ్రప్రదేశ్ యువజనతా అధ్యక్షుడు జిల్లా యువజనతాను ఎన్నికలు చేస్తారని రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ మురళీధరరావు తెలియచేశారు.

ఉయ్యూరులో పోలీసులు కొట్టగా ఒకరి మృతిపట్ల నిరసనగా ట్రాఫిక్ బంద్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జూన్ 18— పోలీసులు కొట్టడంవల్ల వృద్ధుడైన ఒక వ్యక్తి మరణించాడని ఆర్యాదుచేస్తూ ఉయ్యూరులో నేటి సాయంత్రం అయిదు గంటలనేపు ఇందరు—విజయవాడ రోడ్డుపై రాకపోకలు స్తంభింపచేశారు. పందలాది ప్రజాసీకం అ వృద్ధుని మృతదేహాన్ని తీసుకువచ్చి పోలీసు స్టేషన్ ఎదుట రోడ్డుపై పెట్టి తమకు న్యాయం జరిపించాలని కోరారు.

ఈ వార్త తెలిసిన వెంటనే విజయవాడనుంచి అక్కడకు వెళ్ళిన జిల్లా కలెక్టరు శ్రీ వి. ఎస్. రావు మేజిస్ట్రేట్ దర్యాప్తుకు ఉత్తర్వులిచ్చారు. నూజివీడు రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీ ఎం. రామారావు వెంటనే సాక్ష్య సేకరణ ప్రారంభించారు. మరణించిన బత్తుల రాఘవయ్య (65 సం॥) కుటుంబానికి తాత్కాలిక సహాయంగా జిల్లా కలెక్టరు 500 రూపాయలు మంజూరుచేశారు.

ఇందరు నుంచి ఉయ్యూరు వచ్చిన పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎన్. వీరనారాయణరెడ్డి వృద్ధుని మరణానికి ముఖ్య కారకులని ప్రజలు ఆరోపించిన ఇద్దరుకానిస్టేబుల్స్‌ను సస్పెండ్ చేశారు.

ప్రశాంతంగానుండవలసిందని, మేజిస్ట్రేట్ దర్యాప్తు జరిపించి తగు న్యాయం చేయగలమని జిల్లా కలెక్టరు తగుహామీ ఇచ్చినప్పటికీ, ఇద్దరు కానిస్టేబుల్స్‌ను సస్పెండ్ చేసినప్పటికీ ప్రజలుసంతృప్తి పడక, ఇందుకు బాధ్యులైన పోలీసు సిబ్బందిని అరెస్టు చేయాలని కోరారు.

అయితే జిల్లా కలెక్టరు, పోలీసు సూపరింటెండెంట్ మరణించిన రాఘవయ్య కుటుంబ సభ్యులకు, ప్రజలకు తగు న్యాయం కలిగించగలమనివిపరకు సభ్యులచ్చిన హామీమీద వాహనాల రాకపోకలకు అనుమతించడం జరిగింది.

పోలీసుల దౌర్జన్యానికి నిరసనగా కృష్ణాజిల్లాలో ట్రాఫిక్ నిలిపివేసి ప్రజలు నిరసన తెలపడం కడదిన నెలరోజులలో ఇది మూడవ సర్యాయం.

పోలీసు దౌర్జన్యానికి నిరసనగా ఉయ్యూరు పట్టణ ప్రజలు పర్యాదు చేశారు. రాఘవయ్య మృతదేహాన్ని తీసుకువెళ్ళి పోలీసు స్టేషన్ ఎదుట పెట్టి ఇందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు గైకొనాలని అధికారులను వారు కోరారు.

మేజిస్ట్రేట్ దర్యాప్తుకు హామీ యిచ్చినప్పటికీ, ఇద్దరు కానిస్టేబుల్స్‌ను సస్పెండ్ చేసినప్పటికీ ప్రజలుసంతృప్తి పడక, ఇందుకు బాధ్యులైన పోలీసు సిబ్బందిని అరెస్టు చేయాలని కోరారు.

అయితే జిల్లా కలెక్టరు, పోలీసు సూపరింటెండెంట్ మరణించిన రాఘవయ్య కుటుంబ సభ్యులకు, ప్రజలకు తగు న్యాయం కలిగించగలమనివిపరకు సభ్యులచ్చిన హామీమేరకు వాహనాల రాకపోకలకు అనుమతించడం జరిగింది.

పోలీసుల దౌర్జన్యానికి నిరసనగా కృష్ణాజిల్లాలో ట్రాఫిక్ నిలిపివేసి ప్రజలు నిరసన తెలపడం కడదిన నెలరోజులలో ఇది మూడవ సర్యాయం.

డిటెన్యూలపట్ల జైలు అధికారుల ప్రవర్తన

—శ్రీ వరవరరావు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

వరంగల్లు, జూన్ 19—విప్లవ రచయిత శ్రీ వరవరరావును దేశంలో అత్యవసర పరిస్థితి ప్రవేశపెట్టిన వెంటనే అంటే 1975 సంవత్సరం జూన్ 26వ తేదీన అంతరంగిక భద్రతాచట్టంక్రింద వరంగల్లు పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు. జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 1977 సంవత్సరం మార్చి 29వ తేదీన శ్రీ వరవరరావు జైలునుంచి విడుదలైనారు. డిటెన్యూలపట్ల జైలు అధికారుల ప్రవర్తన గురించి తాను జైలునుంచి విడుదలైన తర్వాత చాలామంది అడుగుతున్నారని శ్రీ వరవరరావు "ఆంధ్రజ్యోతి" ప్రతినిధికి తెలుపుతూ అత్యవసరపరిస్థితిలో వరంగల్లు జైలులో ఉన్న రాజకీయ ఖైదీల పట్ల జైలుసిబ్బందిది చట్టవిరుద్ధ ప్రవర్తనకు పాల్పడినదిగా మరికొన్ని ఆసక్తికరమైన విషయాలు వెల్లడించారు.

జైల్లో ఖైదీలకు వచ్చే పత్రికలు సెన్సారుచేసి ఇవ్వడం రివాజు అయితే, ఈ సెన్సారు డిటెన్యూలకు వర్తించదని, నిషేధించబడిన లోహ్యం తప్ప ఏ పత్రికయినా, ఏ పుస్తకం అయినా సెన్సారు చేయకుండా ఇవ్వాలని ఒకసారి జనతాపార్టీ రాష్ట్ర యువజన విభాగం కన్వీనర్ శ్రీ వెంకయ్యనాయుడు రిట్‌లోకు, మరొకసారి విప్లవ రచయితల సంఘం విభాగపక్షం సభ్యుడు శ్రీ భద్రసాయి ప్రసాద్ పెట్టుకున్న రిట్ పిటిషన్‌పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు ఇచ్చిందని, అయినప్పటికీ వరంగల్లు జైలులో పత్రికలలో కొన్ని వార్తలకు మసిపూసి ఇవ్వాలని శ్రీ వరవరరావు ఆరోపించారు.

ఈ విధంగా పత్రికలలోని వార్తలకు మసిపూసి ఇవ్వడం, సెన్సార్ చేసి ఇవ్వడం హైకోర్టు తీర్పుకు విరుద్ధం అని తాము వాదించగా, డిప్యూటి జైలర్ "ఆ కోర్టు మమ్మల్నేం చేస్తుంది. మాకు జైలు రూల్స్ ముఖ్యం కాని, హైకోర్టు తీర్పు గాదిదీ దుడుగుగా సమాధానం ఇచ్చారని శ్రీ వరవరరావు వివరించారు.

ఈ సెన్సార్ పద్ధతి వల్ల దినపత్రికలు డిటెన్యూలకు రావడానికి సాధారణంగా 12 గంటలయినా పట్టేయ్యేది కాదని, హైకోర్టు తీర్పుమే ఈ విధంగా ఉల్లంఘించడం కోర్టు ధిక్కరణ కదా, దీనిపై కోర్టుకు వెళ్ళవలసివస్తుందన్నా తమ మాటలకు పెడచెవిపెట్టి వారు అదే విధమైన ధోరణిలో వ్యవహరించేవారని శ్రీ వరవరరావు వివరించారు.

జైలరూల్స్ ప్రకారం అండర్ ట్రయల్ ఖైదీలు పని చేయక్కరలేదు. అట్టు కోర్టు కస్టడీలో వుంటారు. పీకిందరాబాద్ కుట్రకేసులో అరెస్టు అయిన గోకినేపల్లి బాస్తవ్యుడు డాక్టర్ లక్ష్మయ్యను అండర్ ట్రయల్ ఖైదీగా వరంగల్లు జైలుకు తీసుకురాగానే జమేదార్ తక్కిన ఖైదీలతోపాటు నియ్యంలో రాళ్లు ఏరవలసిందిగా పురమాయించారని, అండర్ ట్రయల్ ఖైదీలు పని చేయనక్కర్లేదని అయన చెరాకరిస్తే జమేదార్ ఆయనను కొట్టడమే గాకుండా, డాక్టర్ లక్ష్మయ్య ఖైదీలను నియ్యం ఏరవద్దని ఎగదోస్తున్నాడని జైలర్‌తో జమేదార్ పిర్యాదు చేశాడని, అప్పుడు జైలర్

కావలెను

విజయవాడలోగల ప్రముఖ పారిశ్రామిక వ్యాపార సంస్థలో క్యాషియర్, గోడౌన్ కీపర్, సేల్స్‌మన్ ఉద్యోగములకు మూడు పేల రూపాయలు ధరావతు కట్టగలిగిన అర్హులైన అభ్యర్థుల నుండి పాస్‌పోర్టు సైజు ఫొటోతో వారం రోజుల లోపల దరఖాస్తులు కోరబడుచున్నవి. కనీస విద్యార్హత పదవ తరగతి. జీతము, ఇతర అలవెన్సులు అభ్యర్థి అర్హతలనుసరించి వుండును. బాక్స్ నెం: 1105

విజయవాడ, 20-6-77 C/o 'ఆంధ్రజ్యోతి', విజయవాడ-10

చిన్నయ విద్యాలయము

అశోక్‌నగర్ : 3 వ లైను, గుంటూరు – 2

బోధన: 6 నుండి 10 వ తరగతి వరకు

ప్రారంభము : 21-6-77 నుండి

నిర్వహణ : ఎలవర్తి రోశయ్య ఎమ్. ఏ.

రిటైర్డ్ ప్రిన్సిపల్-బి. కె. పి. కాలేజి, గుంటూరు.

గమనిక : 1. హాస్టలు వసతులు పరిమితముగా గలవు.

2. Wanted dedicated teachers in all subjects. Salaries according to experience&efficiency

DIMPLE

చర్మవ్యాధులు

(ఆస్త్మా, ఒళ్లు బలహీనతలకు నిపుణులు)

నవ, దొరద, బిల్లలు బిల్లలుగా లేవటం, రంగు, మేహాలు, నల్లమేహాలు, నల్లరంగు, తెల్లమచ్చలు, తెల్లపొడలు, తెల్లచుక్కలు (బొల్లి), దాపలు పొట్టు మొదలైగా రొజు రావటం, తిమిరి, చుట్టకు, మోవమచ్చలు, ఇంక అన్ని చర్మ వ్యాధులకు, ఆస్త్మా, దగ్గు, కానం, ఒళ్ళునలం లేనివారు, జీవితసుఖంలేనివారు

మా ప్రధాన వైద్యులు

డా॥ ఆర్. వి. రాజన్ గారిని ఆర్. ఎం. పి. (ఇండి)

క్రింది కేంద్రములకు ప్రతి నెల వస్తున్నారు. రోగము గలవారు మా వైద్యులను వెంటనే సంప్రతించి, వారి సలహాతో మందులాడి నయము చేసుకునే దానికి ఈ పదవకాశాన్ని మరవకండి. సంప్రదించే ఫీజు రూ. 5-00

సంప్రదించు వేళలు : ఉ॥ 9.00 నుండి 12.00; సా॥ 2.00 నుండి 4.00 వరకు

19, 20	హైదరాబాద్	– తాజ్‌మహల్ హోటల్, అబిడ్స్ రోడ్.
21	రాజమండ్రి	– శాంతినివాస్ హోటల్, మెయిన్ రోడ్.
22	తాడేపల్లిగూడెం	– శాంతినివాస్ హోటల్, రైల్వేస్టేషన్ ఎదుట.
23	విజయవాడ	– మోడరన్ కేఫ్, సామారంగంచౌక్.
24	గుంటూరు	– ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్ రోడ్.
25	నెల్లూరు	– శ్రీ కోమల లాడ్జి, జె. జి. స్ట్రీట్.
26	తిరుపతి	– హోటల్ భీమాస్, రైల్వే స్టేషన్ దగ్గర

KARTHIKEYA VAIDYASALAI
PALANI P.O. (624601) Tamil Nadu. TEL: KARTHI KEYA

MINERVA

తిరుమల

జులై 7 లోగా

ముగుస్తుంది.

ముగింపు గడువులోగావే

వమోదు చేసుకోండి

త్వరపడండి — ఇప్పుడే వెళ్ళండి

గుజరాత్ సేవింగ్స్

ఆంధ్రప్రదేశ్ బ్రాంచీలు :

1] 6-1-751, బ్యాంక్ స్ట్రీట్, కోఠి, ఖాన్ హోటల్ ఎదురుగా, హైదరాబాదు-1. ఫోన్ 58706

2] గాంధినగర్, కొత్తూరి బిల్డింగు, బీచ్‌రోడ్, విజయవాడ-3, ఫోన్ 72152

46-22-5., మెడపైన, స్టేషన్‌రోడ్ విశాఖపట్నం-530016

1-6-51 మార్కెట్‌రోడ్, క్లాక్ టవర్ దగ్గర, జగిత్యాల (పోస్టు) కరీంనగర్ జిల్లా

డాక్టరు మలేదార్స్ క్లినిక్, గాంధీ చౌక్, విజయవాడ.

1-6-5 శాస్త్రిరోడ్, కరీంనగర్

రాష్ట్రపతి రోడ్, గాయత్రి బిల్డింగ్ ఖమ్మం

8-8-27 షా బజార్, మహబూబ్ నగర్

డోర్ నెం. 28-11-40 నేరెళ్ళ బిల్డింగు, ఏలూరు బజారు, గుంటూరు-3

18/177నెహ్రూరోడ్, కర్నూల్

8-24-151, కె. పి. పి బిల్డింగ్, మెయిన్ రోడ్డు, రాజమండ్రి.

71, ఆంధ్రబాంక్ బిల్డింగు, 111 వరోజినీదేవిరోడ్డు, కోఠిమందిర ఎదురుగా, సికింద్రాబాద్-500 003

13] పి. ఆర్. రావు బిల్డింగు, మెయిన్ బజారు, కాకినాడ.

14] పి. వి. ఎస్. మానషన్, శేషాసిరావ్ వీధి, విశాఖపట్నం.

15] బస్టాండు వద్ద, సి.టి. బిల్డింగ్.

16] 21/186 వ్యాపార్ ఫకీర్‌సాహెబ్ వీధి, కడప.

17] 37-1-233 ఆర్ంపు రోడ్డు, ఒంగోలు.

18] శంకర్ భవన్, రింగురోడ్డు శ్రీకాకుళం.

19] 7-142, వ్రకాష్‌రోడ్డు, అనంతపూర్

20] 15, జె. వి. మున్సిపల్ బిల్డింగ్స్, ఆర్ంకురోడ్డు, నెల్లూరు.

21] 5, మేడమీద – అన్నపూర్ణా మార్కెట్, బరంపురం.

22] 8-3-51, సుందర్‌టాకీస్ రోడ్, సుందరభవన్, ఖమ్మం, 507001.

హెచ్. ఓ. 518 కలా)దేవి రోడ్,

బొంబాయి – 400002 (మూడవ అంతస్తు)

ఇండియా అంతటా బ్రాంచీలు కలవు

హైదరాబాదులో జనతా విజయోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 19— ఉత్తరాది రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో జనతాపార్టీ అఖండ విజయం సాధించినందుకు హైదరాబాదు పౌరులు విజయోత్సవం జరుపుకున్నారు. అత్యయిక పరిస్థితి వ్యతిరేకంగా కాంగ్రెసును తిరిగి పరాజయం పాలు చేసినందుకు ఓటర్లకు వీరు అభినందించారు.

ఈ సందర్భంగా పరేపూర్ దర్వాజా వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభలో శాసన సభ్యుడు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రసంగిస్తూ, ఉత్తరాది రాష్ట్రాల ప్రజల అడుగుజాడలలో నడిచి, నక్సలైట్ల పేరుతో వేలకొలది అమాయక ప్రజలను వధించిన అవినీతికరమైన రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దె దింపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

జనతాపార్టీ నాయకుడు శ్రీ కె. ఎం. ఖాన్, జనతాపార్టీ నగర శాఖ ఉపాధ్యక్షుడు శ్రీ బగసిలాల్, ప్రొఫెసర్ అలంబుండ్ మిరి, శ్రీ సాలార్ మియాజీ ప్రభృతులు ప్రసంగించారు.

ఆకాశవాణి

మంగళవారం, జూన్ 21

హైదరాబాద్—ఎ

6.55 వరంగల్ జిల్లా సమాచార లేఖ, 7-15 లలిత సంగీతం, సీతారత్నం గుప్త 7-40 చిత్రసీమ; 8-30 తాడేపల్లి లోకనాథ శర్మ : గానం. 11-45 చిత్రసీమ; 1-00 చిత్రసీమ, 2 10 సంగీతమున ఎమ్. ఎస్ సుబ్బులక్ష్మి : గానం; 8.00 పవిత్ర దేవాలయం—నాటకం, రచన : కె. రాజబాబు

హైదరాబాద్—బి

ఉ॥ 7-10 కర్ణాటక సంగీతం : జి. సుశీల : గానం; సా॥ 6-15 హిందుస్థానీ సంగీతం. 7-05 రంగులరాట్నం.

విజయవాడ

ఉ॥ 6-50 జిల్లా సమాచార లేఖ, 7-15 లలిత సంగీతం. 7-30 లయ విన్యాసం పి. ఎమ్. మువిరామయ్య : డోలు. 7-45 చిత్రతరంగిణి. 8-30 ఎ. మనోరమ : వయొలిన్. మ॥ 11-45 చిత్రతరంగిణి. 12-05 ఎ. మనోరమ : వయొలిన్, 1-10 చిత్రతరంగిణి, 2-10 చిత్రతరంగిణి. సా॥ 6-15 శాస్త్రీయ సంగీతం—శ్రోతలు కోరిన పాటలు, 6-25 రవమాధురి, 7.00 మార్కెట్ ధరలు, 7-45 హైదరాబాదు వలె, 8.00 పవిత్ర దేవాలయం—నాటకం.

విశాఖపట్టణం

ఉ॥ 7-30 మువద్ధ సంగీతం – వింజమూరి లక్ష్మి: గానం, 7-45 ఆరాధన, మ॥ 12-00మధుమంజరి 1-10 అర్. విద్యుమణి వీణ: సా॥ 5-30 సంగీత కీర్తన (దేశరక్తి గేయం) 8-00 పవిత్ర దేవాలయం—నాటకం. 9-45 రాగం, తానం, పల్లవి.

కడప

ఉ॥ 7-30 కర్ణాటక సంగీతం: వి.అర్ రోశమ్మ బృందం: వాద్యస్వరం. 8-30 చిత్రమంజరి. మ॥ 1.00 చిత్రహారి. సా॥ 5-15 చిత్రమాల. 8.00 పవిత్రదేవాలయం—నాటకం రచన : కె. రాజబాబు. 9-45 రాగం, తానం, పల్లవి.

ఆస్ట్రేలియా చే 7 వికెట్లకు 278 పరుగులు

లండన్, జూన్ 19— ఇంగ్లండ్, ఆస్ట్రేలియా జట్టుల మధ్య లార్డ్స్‌లో జరుగుతున్న మొదటి టెస్టు మ్యాచ్‌లో మిగిన మూడవరోజు ఆట ముగిసేసరికి ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్సులో ఏడు వికెట్ల నష్టానికి 278 పరుగులు చేసింది.

ఇంగ్లండ్ జట్టు మొదటి ఇన్నింగ్సులో 216 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా జట్టు కెప్టెన్ గ్రెగ్ చాపెల్ పెర్సెంట్ సైడిగ్ బార్డర్‌పై ప్రతిభావంతంగా ఆడి మొదటి ఇన్నింగ్సు ఇంగ్లండ్‌పై ఆధిక్యత సంపాదించాడు.

మొదట ఆట ముగిసేసరికి వున్న స్కోరుపై ఒక్క పరుగు కూడా చేయకుండానే ఇంగ్లండ్ ఒక వికెట్ నష్టపరచింది.

థామస్ 61, పర్సెంట్ 81 పరుగులు చేశారు.

స్కోర్ వివరాలు:

ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్స్ 216 ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్ : మెకాస్కిల్ ఔట్ 23, రాడిన్‌సన్ బిలెవర్ 11, జి ఎస్. చాపెల్ ఔట్ బి విల్లీస్ 81. బార్డర్ సి బ్రేరీ బి విల్లిస్ 53. హూక్స్ సి బ్రేరీ బి ఓల్డ్ 11. మార్ష్ ఎల్‌బిడబ్లు; బి విల్లీస్ 1 కె ఓ కేఫ్ నాటౌట్ 8 బాకర్ నాటౌట్ 1 ఎక్స్‌ట్రాలు 23 మొత్తం (ఏడు వికెట్లకు) 218 పరుగులు.

అమృతరాజ్ సోదరుల విజయం

లండన్, జూన్ 19—క్వీన్స్ క్లబ్‌లో జరుగుతున్న రాలింగ్స్ ఇంటర్నేషనల్ టెన్నిస్ క్లబ్ డబుల్స్ టెన్నిస్ టైటిల్స్ పోటీలో అమృతరాజ్ సోదరులు బ్రిటన్‌కు చెందిన డేవిడ్. జాన్ లాయిడ్‌లను 6-1, 6-2 తేడాతో ఓడించారు.

సింగిల్స్ పోటీలో మెక్సికో ఆటగాని గెలుపు

టెన్నిస్ సింగిల్స్ టైటిల్స్ పోటీలో మెక్సికోకు చెందిన రాల్ రామిరెజ్ బ్రిటన్‌కు చెందిన మార్క్ కాక్స్‌ను 9-7, 7-5 తో ఓడించాడు.

ఆయనకు 7800 డాలర్లింగ్‌ల బహుమతి లభించింది.

ఆగ్రాలో ఆసియన్ స్కూల్స్ ఫుట్‌బాల్ పోటీలు

ఉజ్జయిన్, జూన్ 19—ఎనిమిదవ ఆసియన్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఆగ్రాలో ఆగస్టు 15 నుండి 25వ తేదీ వరకు జరుగుతాయని భారత స్కూల్స్ గేమ్స్ సమాఖ్య అధ్యక్షుడు డాక్టర్ విశ్వామిత్ర మోహన్ చెప్పాడు.

ఈ పోటీలలో ఇరాన్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, మలేసియా, జపాన్, ఇండోనీసియా, దక్షిణకొరియా, ఉత్తరకొరియాలు పాల్గొనగలవని అనుకొంటున్నాడు.

ఈ పోటీలు వీగ్ ప్రాంతపదికపై జరుగుతాయి.

విశాఖలో ఆలిండియా చదరంగం పోటీలు

విశాఖపట్నం, జూన్ 19— ఇక్కడి ఎ. వి. ఎన్. కళాశాలలో అఖిలభారత చదరంగం పోటీలకు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ హెచ్. జె. దొర గారు సాయంత్రం ప్రారంభోత్సవం చేశారు. హిందూ రీడింగ్ రూమ్ వజ్రోత్సవాల సందర్భంగా విశాఖజిల్లా చదరంగం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. జూన్ 18 నుంచి 24 వ తేదీవరకు జరిగే ఈ పోటీలలో అనేక మంది ప్రముఖ ఆటగాళ్ళు పాల్గొంటున్నారు.

చదరంగం ఆటలో ఎవరు గెలిచారు, ఎవరు ఓడారు అన్నది ప్రధానం కాదని ఒకరు ఎంత ప్రతిభావంతంగా ఆడారన్నది ముఖ్యమని శ్రీ దొర అన్నారు. హిందూ రీడింగ్ రూమ్ అధ్యక్షుడు శ్రీ ఆర్. స్వామినాథన్ అహూతులకు స్వాగతం పలికారు. శ్రీ డి బలభద్రరావు వందన సమర్పణ చేశారు.

ప్రథమ విజేతకు 1116 రూపాయల నగదు బహుమతి. ద్వితీయ, తృతీయ విజేతలకు 500 రూపాయలు, 250 రూపాయల నగదు బహుమతులను ఇస్తారని కార్యదర్శి శ్రీ కె. అప్పారావు చెప్పారు.

పార్టీ శాసనసభ్యులతో ఎం. జి. ఆర్. చర్చలు

మద్రాసు, జూన్ 19— పుదుచ్చేరిలో మంత్రివర్గం ఏర్పాటుకు సంబంధించి ఎఐఎ. డి. ఎమ్. కె. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. జి. రామచంద్రన్ నేడు తన పార్టీ శాసనసభ్యులతో మరో దఫా చర్చలు జరిపారు.

10 మంది సభ్యులుగల శాసనసభలో అన్నా డి.ఎంకెకు 14 మంది సభ్యులున్నారు. పూర్తి మెజారిటీకి ఇద్దరు తక్కువన్నమాట.

ప్రభుత్వం ఏర్పాటుపై జనతాతో ఒప్పందం కుదుర్చుకొనడానికి సంబంధించి పార్టీ అధ్యక్షుడు శ్రీచంద్రశేఖర్‌తో చర్చలు పేమిత్తం అన్నా డి.ఎం.కె. డిప్యూటి ప్రధాన కార్యదర్శి శ్రీ కె. మనోహరన్, పార్లమెంటు సభ్యుడు శ్రీ దాలవాయినూర్ నెడు ధిల్లి వెళ్ళారు.

కొద్దిరోజులలో రాష్ట్రంలో పరిస్థితి తేలిపోకగలదు. ఇది ఇలా వుండగా నాయకుని ఎన్నిక నిమిత్తం అన్నాడి.ఎం.కె సభ్యులు వచ్చే మంగళవారం పుదుచ్చేరిలో సమావేశం కాగలరని అనుకొంటున్నారు.

ఉచితము ! ఉచితము !

తెల్ల మచ్చలు

మా చికిత్స ప్రారంభించగానే మచ్చల రంగులో మార్పు వస్తుంది. పరీక్షించి మా మందు ఎంత పని చేస్తుందో చూడండి. రోగి వివరాలు వ్రాసి ఉచితంగా ఒక పాకెట్ మందు పొందండి.

LALIT AYURVEDIC PHARMACY (AJ)
P.o. Katrisarai (GAYA)

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్

హైదరాబాదు

షెడ్యూల్డు బ్యాంకులు మరియు కో-ఆపరేటివ్ బ్యాంకులు మినహా ఇతర ఆర్థిక సంస్థలకు ప్రాతినిధ్యం వహించే స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్స్ చట్టం 1951 యొక్క సెక్షన్ 10 క్లాజు (డి) క్రింద ఒక డైరెక్టర్ ఎన్నిక నిమిత్తం షేరుహోల్డర్ల ప్రత్యేక సర్వసభ్య సమావేశం.

ప్రకటన

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ షేరుహోల్డర్ల ప్రత్యేక సర్వసభ్య సమావేశం దిగువనియిబడిన కారణములను పరిశీలన నిమిత్తం చిరాగ్ అలిలేన్ హైదరాబాదు—ఎ. పి. పర్యాటక కార్పొరేషన్ కార్యాలయములో జులై 15 1977 శుక్రవారం ఉ. గం. 10-00 లకు జరుపబడుతుంది.

డైరెక్టరుగా రిటైరు అవుతున్న శ్రీ ఎన్. బాల సుబ్రహ్మణ్యన్ స్థానంలో సెక్షన్ 4 (3) (సి) క్రింద షెడ్యూల్డు బ్యాంకులుమరియు కో-ఆపరేటివ్‌బ్యాంకులు మినహా ఇతర ఆర్థిక సంస్థలకు ప్రాతినిధ్యంవహించే స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్స్ చట్టం 1951 లోని సెక్షన్ 14 (2) తో చదవబడే సెక్షన్ 10 (డి) క్రింద ఒకడైరెక్టరును ఎన్నుకొనుట కొరకు.

రిటైరు కాబడే శ్రీ ఎన్. బాలసుబ్రహ్మణ్యన్ డైరెక్టరుగా తిరిగి ఎన్నికకు అర్హులు. మరియు అట్లు ఎన్నిక కాబడిన వ్యక్తి ఎదలిలో 4 సం॥ పాటు ఉండగలడు.

(బోర్డు వారి అనుమతితో)
డి. శంకరగుప్తస్వామి,
మేనేజింగ్ డైరెక్టర్

ఆంధ్రప్రదేశ్ స్టేట్
ఫైనాన్షియల్ కార్పొరేషన్,
పి. బి. నెం 165
5-9 194, చిరాగ్ అలిలేన్,
హైదరాబాదు—500 001 ఎ.పి.

ప్రకాశమైన

లలిత్ పిరా

తయారీదారు
ఇండస్ట్రియల్ రిసెర్చ్ కార్పొరేషన్
మదరాసు-600 041
బంగళూరు-560 003

ADWAVE/IRC/373 TEL

గొప్ప సదవకాశము!

రండి! త్వరపడండి!

పమండిరోయ్! వినికారాయిరోయ్!

ఆషాఢమాసం వచ్చేసింది! ఈ సంవత్సరములలో శ్రీనిల్వో సూపర్‌బజార్ వారిచే ప్రత్యేకముగా నిర్మిక చేయబడిన

అందరికీ నచ్చే అన్నిరకాల వస్త్రములకు ప్రత్యేక తగ్గింపు ధరలు!

10% నుండి 50% వరకూ రిబేటు

యిచ్చబడుతూంది ధరలు మండిపోయే ఈ రోజులలో

డబ్బు ఆదా చేయండి!

మీకు నచ్చిన డిజైనులు ఎన్నికకు మంచితరుణం

శ్రీనిల్వో సూపర్‌బజార్

గవర్నరుపేట * బందరు బస్టాండు * బెంజిసర్కిల్ * విజయవాడ-2. ఫోన్: 76912.

CHAITRA-CS-95 TEL

దక్షిణ మధ్య రైల్వే

(విజయవాడ — గూడూరు రైల్వే విద్యుద్దీకరణ ప్రాజెక్టు)

టెండరు నోటీసు

నెం. RE/DEN/BZA/27

డివిజనల్ ఇంజనీరు/రైల్వే విద్యుద్దీకరణ/విజయవాడ వారిచే దిగువనీయబడిన ఐటమ్ నిమిత్తం సీలువేయబడిన టెండర్లు ది. 14.7-1977 గం. 15-00ల వరకు కోరబడుచున్నవి.

వ. నెం.	వివరం	సుమారు విలువ	ధరావత్తు
1.	ఎలక్ట్రిక్ లోకోషెడ్, విజయవాడ వద్ద మైనర్ సర్వీసు భవనముల కొరకు మూవర్ స్క్రీన్ నిర్మాణం (ఒక అయిటమ్ మాత్రమే)	రు. 1 50 000/-	3750/-

నిర్దిష్టపారంలో ఉన్న టెండరు ఫారములు దిగువ సంతకందారు కార్యాలయం నుండి స్వయంగా తీసుకొనెట్లయితే రు 10/- పోస్టుద్వారా అయితే రు 10/- ప్రతి టెండరుకు చెల్లించి నగదు రశీదు చూపి పొందవచ్చును. ఈ మొత్తం డివిజనల్ క్యాషియర్ (పే) /రైల్వే విద్యుద్దీకరణ/దక్షిణ మధ్య రైల్వే / విజయవాడ లేదా డివిక్యాషియర్/సికింద్రాబాదు లేదా దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ఎదేని స్టేషన్ మాస్టరుకు చెల్లించవచ్చును. అందు మీదట పొందిన రశీదు పై నివ్వబడిన కార్యాలయమునకు టెండరు ఫారముల ఖరీ కొరకు వ్రాయు అభ్యర్థనతో కలిపి పంపాలి. దరఖాస్తులో టెండరుదారుని పూర్తి చిరునామా వ్రాయాలి. టెండరు ఫారము విలువ ఎట్టి పరిస్థితులలోను వాపసు చేయబడదు. టెండరు ఫారములు మార్చుకొనుటకు వీలు లేదు.

పోస్టు ద్వారా టెండరు ఫారముల ఖరీ చేయుటకు అఖరు తేదీ— 2-7-77

స్వయంగా తీసుకొనే వారికి టెండరు ఫారములు ఖరీ చేయు అఖరు తేదీ – 12-7-77

ధరావత్తు డిపాజిట్టు చేయుటకు అఖరు తేదీ– 14-7-77 గం. 14-00లకు ముందు.

టెండర్లు దాఖలుకు అఖరు తేదీ– 14-7-77 గం. 15-00లకు ముందు.

టెండర్లు తెరియు తేదీ మరియు సమయము 14-7-77 గం. 15-30 లకు

డివిజనల్ ఇంజనీరు
రైల్వే విద్యుద్దీకరణ, విజయవాడ

Pub 102/L7-78

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-520010. Editor: Nanduri Ramamohana Rao